## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న
మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!

సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:97 | సోమవారం నవంబర్ 03 2025 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


# పాక్‌లో ఉగ్రస్థావరాలపై బాంబులు..

## భారత్‌లో ఆ కుటుంబానికి నిద్రలేని రాత్రులు: ప్రధాని మోదీ



**ప్రధాని మోదీ మాట్లాడుతూ, 'ఆపరేషన్ సిందూర్' షాక్ నుంచి పాకిస్థాన్, కాంగ్రెస్‌లు ఇంకా కోలుకోలేకపోయాయి.**

'ఆపరేషన్ సిందూర్' షాక్ నుంచి పాకిస్థాన్, కాంగ్రెస్‌లు ఇంకా కోలుకోలేకపోయాయని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ఆ ఆపరేషన్ సమయంలో దాయాది దేశంలో ఉగ్రస్థావరాలపై బాంబులు పడుతుంటే.. ఇక్కడ కాంగ్రెస్ రాజకుటుంబం నిద్రలేని రాత్రులు గడిపిందన్నారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఆరాలో నిర్వహించిన ప్రచార సభలో ప్రతిపక్షాలపై ప్రధాని మోదీ విరుచుకుపడ్డారు. 'జంగల్‌రాజ్'ను బిహార్ ప్రజలు మర్చిపోలేదని, ఆ నేతలు చరిత్రలోనే అత్యంత దారుణమైన ఓటమిని చవిచూడబోతున్నారని చెప్పారు.

'తుపాకీ ఎక్కుపెట్టి సీఎం అభ్యర్థిత్వం'.. "ఆర్జేడీకి అనుకూలంగా సీఎం అభ్యర్థిని ప్రకటించాలని కాంగ్రెస్ అనుకోలేదు.

-పేజి 2లో

- ఆ ఆపరేషన్ సమయంలో పాక్ ఉగ్రస్థావరాలపై బాంబులు పడుతుంటే, ఇక్కడ కాంగ్రెస్ రాజకుటుంబం నిద్రలేని రాత్రులు గడిపారు.
- బిహార్ ప్రజలు 'జంగల్‌రాజ్'ను మర్చిపోలేదని, ప్రతిపక్షాలకు అత్యంత దారుణమైన ఓటమి తప్పదని మోదీ పేర్కొన్నారు.
- సీఎం అభ్యర్థిత్వంపై తుపాకీ: ఆర్జేడీ.. కాంగ్రెస్ తలపై తుపాకీ ఎక్కుపెట్టి తేజస్వీ యాదవ్‌ను సీఎం అభ్యర్థిగా ప్రకటించేందుకు అంగీకరింపజేసిందని విమర్శించారు.
- ఎన్నికల అనంతరం ఆ పార్టీల నేతలు పరస్పరం పోట్లాడుకుంటారని ప్రధాని జోస్యం చెప్పారు.



## చెరువులోకి దిగి..

### రాహుల్ గాంధీ చేపల వేట

దీనికి సంబంధించిన దృశ్యాలను కాంగ్రెస్ పార్టీ 'ఎక్స్' వేదికగా పోస్ట్ చేసింది.

2లో

## 'సీఎంఎస్-03' ప్రయోగం

## విజయవంతం..

### నిర్ణీత కక్ష్యలోకి భారీ ఉపగ్రహం



2లో



## ఏపీ సీఎం

### చంద్రబాబు దంపతులకు

## లండన్‌లో ఘన స్వాగతం



అమరావతి: ముఖ్యమంత్రి చంద్రబాబు.. సతీమణి భువనేశ్వరితో కలిసి వ్యక్తిగత పర్యటన నిమిత్తం లండన్ చేరుకున్నారు. ఈ సందర్భంగా సీఎం దంపతులకు అక్కడి తెలుగు కుటుంబాలు ఘన స్వాగతం పలికాయి. తెలుగు వారిని చంద్రబాబు దంపతులు ఆప్యాయంగా పలకరించారు. ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ, హెరిటేజ్ ఫుడ్స్ ఎండీగా ఉన్న భువనేశ్వరికి 'ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డైరెక్టర్స్' (ఐఓడీ) సంస్థ 2025 సంవత్సరానికి డిస్టింగ్విష్డ్ ఫెలోషిప్ అవార్డును నవంబరు 4న లండన్‌లో ప్రదానం చేయనుంది.

-పేజి 2లో

- వ్యక్తిగత పర్యటన తర్వాత ముఖ్యమంత్రి లండన్ పారిశ్రామికవేత్తలు, ప్రవాసాంధ్రులతో భేటీ అవుతారు.
- విశాఖలో జరగనున్న సీఐఐ భాగస్వామ్య సదస్సుకు వారిని ఆహ్వానిస్తారు.
- నవంబరు 6న ఆయన తిరిగి అమరావతికి చేరుకుంటారు.

# కోకాపేటలో మున్నూరుకాపు భవననిర్మాణం పూర్తి చేస్తాం:



**మూసాపేటలోని మెజెస్టిక్ గార్డెన్స్‌లో జరిగిన మున్నూరు కాపు, కాపుల ఆత్మీయ సమ్మేళనానికి మంత్రి హాజరయ్యారు.**

- కుల గణన నిర్వహించి తెలంగాణ దేశానికి రోల్‌మోడల్‌గా నిలిచిందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.
- 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసేందుకు చట్టపరంగా ముందుకు వెళ్తున్నామని, బలహీనవర్గాలన్నీ ఐక్యంగా పోరాడి దీనిని సాధించుకోవాలని పిలుపునిచ్చారు.

హైదరాబాద్: కుల గణన నిర్వహించి దేశానికి తెలంగాణ రోల్‌మోడల్‌గా నిలిచిందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసేందుకు చట్టపరంగా ముందుకు వెళ్తున్నామన్నారు. బలహీనవర్గాలన్నీ ఐక్యంగా పోరాడి దీనిని సాధించుకోవాలన్నారు. మూసాపేటలోని మెజెస్టిక్ గార్డెన్స్‌లో నిర్వహించిన మున్నూరు కాపు, కాపుల ఆత్మీయ సమ్మేళనానికి ఆయన హాజరయ్యారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు కాపు, మున్నూరు కాపు సామాజిక వర్గానికి చెందిన వారంతా ఏకగ్రీవంగా మద్దతు తెలిపారు. ఈ సమావేశంలో పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. కోకాపేటలో మున్నూరు కాపు భవననిర్మాణం పూర్తి చేస్తామని ఈ సందర్భంగా పొన్నం హామీ ఇచ్చారు.

-పేజి 2లో

## కూటమి ప్రభుత్వంపై బురద జల్లేందుకే వైకాపా నేతల నకిలీ మద్యం కుట్ర: మంత్రి అనగాని



2లో

## సచిన్ వినయం, మానవత్వం ప్రత్యక్షంగా చూశా: మంత్రి నారా లోకేశ్



అమరావతి: క్రికెట్ దిగ్గజం సచిన్ తెందూల్కర్‌ను విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి లోకేశ్ కుటుంబ సభ్యులు కలిశారు. తన జీవితంలో ఇది ఒక 'ఫ్యాన్ బాయ్ మోమెంట్' అంటూ లోకేశ్ తన ఎక్స్ ఖాతాలో పోస్టు చేశారు. సచిన్ వినయం, మానవత్వం గురించి విన్నవన్నీ నిజమేనని, వాటిని ప్రత్యక్షంగా

## తొక్కిసలాట ఘటనను వైకాపా రాజకీయంగా వాడుకుంటోంది: మంత్రి సంధ్యారాణి



కాశీబుగ్గ: శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో జరిగిన తొక్కిసలాట ఘటనను వైకాపా రాజకీయంగా వాడుకుంటోందని మంత్రి సంధ్యారాణి విమర్శించారు. తొక్కిసలాటపై రాజకీయాలు చేయడం దుర్మార్గమన్నారు. వైకాపా చర్యలు ప్రజాస్వామ్య విలువలు,

-పేజి 2లో

## దమ్ముంటే.. సన్నబియ్యం పథకం ఆపి చూడండి:



హైదరాబాద్: జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారంలో భాజపాను విమర్శించి మజ్లిస్ ఓట్లు పొందాలని కాంగ్రెస్ కుట్ర చేస్తోందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఆరోపించారు. కాంగ్రెస్‌కు ఓటు వెయ్యకపోతే సన్నబియ్యం రద్దవుతాయని ప్రజలను సీఎం బెదిరిస్తున్నారని విమర్శించారు.

-పేజి 2లో

## హైదరాబాద్‌లో పలు చోట్ల భారీ వర్షం



హైదరాబాద్: నగరంలోని పలు ప్రాంతాల్లో ఆదివారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. కుత్బుల్లాపూర్, బహదూర్‌పల్లి, జీడిమెట్ల, లింగంపల్లి, కూకట్‌పల్లి, సికింద్రాబాద్, జూబ్లీహిల్స్, మాదాపూర్, పంజాగుట్ట తదితర ప్రాంతాల్లో కురిసిన వర్షానికి రహదారుల జలమయమయ్యాయి. దీంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పలు చోట్ల ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. రహదారులపై వాహనాలు నెమ్మదిగా కదులుతున్నాయి.

# హైదరాబాద్‌కు రానున్న ఫుట్‌బాల్ స్టార్ మెస్సీ



ప్రపంచ ఫుట్‌బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సీ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'గోట్ టూర్ ఆఫ్ ఇండియా 2025' కార్యక్రమంలో ఇప్పుడు హైదరాబాద్ కూడా చేరింది. మొదట కేరళలో జరగాల్సిన కొచ్చి లెగ్ రద్దు అయింది. దాంతో దక్షిణ భారతదేశ అభిమానుల కోసం హైదరాబాద్‌లో మెస్సీ పర్యటనకు పూర్తి సన్నాహాలు చేస్తున్నారు. ఈ కొత్త అప్‌డేట్‌తో మెస్సీ ఫ్యాన్స్‌తో పాటు ఫుట్‌బాల్ అభిమానులు కూడా ఎంతో ఆతృతగా ఎదురుచూస్తున్నారు.కేరళ స్పోర్ట్స్ మంత్రి వి. అబ్దురహిమాన్ నవంబర్ 17న కొచ్చిలో అర్జెంటీనా ఫ్రెండ్లీ మ్యాచ్‌ను ప్రకటించినప్పటికీ, అది రద్దు కావడంతో నిర్వాహకులు దక్షిణ భారత అభిమానులకు కూడా అవకాశం ఇవ్వాలని నిర్ణయించారు. "ఇప్పుడు మేము దక్షిణాన్ని కూడా కవర్ చేస్తున్నాం. ఇది దక్షిణ భారత ఫుట్‌బాల్ అభిమానులకు అంకితం" అని ఈ టూర్ ప్రధాన నిర్వాహకుడు సతద్రు దత్తా తెలిపాడు. "ముంబై ద్వారా పశ్చిమం, కోల్‌కతా ద్వారా తూర్పు, ఢిల్లీ ద్వారా ఉత్తరం ఇప్పటికే కవర్ అయ్యాయి. ఇప్పుడు హైదరాబాద్ చేరడంతో దక్షిణం కూడా భాగమవుతుంది. చెన్నై, కేరళ, హైదరాబాద్‌లో మెస్సీ అభిమానులు విపరీతంగా ఉన్నారు" అని తెలిపాడు.హైదరాబాద్ చేర్చడంతో ఈ టూర్ దేశంలోని నాలుగు ప్రాంతాలను కలిపి కవర్ చేయనుంది. కోల్‌కతా (తూర్పు), హైదరాబాద్ (దక్షిణం), ముంబై (పశ్చిమం), న్యూ ఢిల్లీ (ఉత్తరం). భారత్‌లో ఇప్పటివరకు జరిగిన అత్యంత విస్తృత క్రీడా పర్యటనల్లో ఇదొకటి కానుంది. సతద్రు దత్తా వివరించిన ప్రకారం హైదరాబాద్ లెగ్‌లో సెలబ్రిటీ ఫుట్‌బాల్ మ్యాచ్, సంగీత కార్యక్రమం, గౌరవ సత్కార వేడుక, ఫుట్‌బాల్ క్లినిక్ వంటి పలు అంశాలు ఉండనున్నాయి. "ఇది గోట్ కప్ విస్తరణ లాంటిదే. దక్షిణ భారత సినీ తారలు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొంటారు" అని తెలిపాడు.మెస్సీ డిసెంబర్ 12 అర్ధరాత్రి లేదా డిసెంబర్ 13 ఉదయం భారత్‌కి రానున్నారు. ఆయన దుబాయ్‌లో ఒక చిన్న విరామం తీసుకున్న తర్వాత నేరుగా భారత పర్యటన ప్రారంభిస్తారు. డిసెంబర్ 13న కోల్‌కతాలో టూర్ ప్రారంభమై, అదే రోజు సాయంత్రం హైదరాబాద్‌లో కొనసాగుతుంది. డిసెంబర్ 14న ముంబైలో, డిసెంబర్ 15న న్యూ ఢిల్లీలో ముగుస్తుంది. ఢిల్లీలో మెస్సీ ప్రధాని నరేంద్ర మోదీని కలుసుకునే అవకాశం ఉందని దత్తా తెలిపాడు.హైదరాబాద్ ఈవెంట్ గచ్చిబౌలి స్టేడియం లేదా రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ స్టేడియంలో జరగనుందని ఆయన తెలిపారు. టికెట్ అమ్మకాలు వారం రోజుల్లో ప్రారంభమవుతాయి. మెస్సీతో పాటు ఆయన అర్జెంటీనా సహచరులు లూయిస్ సువారేజ్, రోడ్రిగో డి పాల్ కూడా ఈ టూర్‌లో పాల్గొంటారని నిర్వాహకులు పేర్కొన్నారు. ఇప్పటికే ముంబై వాంఖడే స్టేడియం టికెట్లు సేల్ అవగా, కోల్‌కతా, ఢిల్లీ టికెట్లు కూడా దాదాపు పూర్తిగా అమ్ముడవుతున్నాయి.

# మహిళలకు గుడ్‌న్యూస్.. తగ్గిన బంగారం ధరలు



బంగారం కొనుగోలు చేయాలనుకునే మహిళలకు అదిరే శుభవార్త! ఇటీవల ఒక్కసారిగా పెరిగిన బంగారం ధరలు ఇవాళ మళ్లీ తగ్గిపోయాయి. దీంతో వినియోగదారులకు పెద్ద ఊరట లభించింది.ఈరోజు హైదరాబాద్ మార్కెట్లో 24 క్యారెట్ల గోల్డ్ రేటు 10 గ్రాములకు రూ.280 మేర తగ్గి రూ.1,23,000 వద్దకు దిగివచ్చింది.అలాగే 22 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ.250 మేర తగ్గి రూ.1,12,750 వద్దకు చేరింది.అయితే, వెండి మాత్రం విరుద్ధ దిశలో కదిలింది. ఇవాళ వెండి ధర రూ.1,000 మేర పెరిగి కిలోకు రూ.1,66,000 వద్దకు చేరింది. బంగారం ధరలు పండుగల సీజన్‌లో తగ్గడంతో, జ్యువెలరీ షాపుల్లో మళ్లీ కస్టమర్ల రద్దీ పెరగనుంది.వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

# కింజరాపు ఎర్రం నాయుడు వర్ధంతి సందర్భంగా నివాళులు



ఉత్తరాంధ్ర ముద్దుబిడ్డగా, ఉన్నత విలువలకు ప్రతిరూపంగా నిలిచిన స్వర్గీయ కింజరాపు ఎర్రం నాయుడు గారి వర్ధంతి సందర్భంగా రాష్ట్ర రాజకీయ నేతలు, కార్యకర్తలు ఆయనను స్మరించారు. రాష్ట్ర రాజకీయాల్లోనే కాకుండా జాతీయ స్థాయిలోనూ తనదైన ముద్ర వేసిన ప్రజానేతగా ఎర్రం నాయుడు గారి సేవలు చిరస్మరణీయమని వారు గుర్తుచేశారు. ఈ సందర్భంగా కింజరాపు కుటుంబ సభ్యులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు కలిసి ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రజల అభ్యున్నతికి, పారదర్శక రాజకీయాలకు ఆయన చేసిన కృషి ఈ తరం రాజకీయ నాయకులకు ఆదర్శమని వారు పేర్కొన్నారు.తెలుగుతేజంగా, ఉత్తమ పార్లమెంటేరియన్‌గా ఎర్రం నాయుడు గారు దేశ రాజకీయాల్లో విశిష్ట స్థానం సంపాదించారని అన్నారు. ఆయన నిస్వార్థ సేవా భావం, ప్రజల పట్ల చూపిన మమకారం

# దమ్ముంటే.. సన్నబియ్యం పథకం ఆపి చూడండి: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

మొదటి పేజీ తరువాయి

సీఎం హోదాలో ఉన్న వ్యక్తి బెదిరింపు రాజకీయాలు చేయడం ఎంతవరకు సమంజసమని నిలదీశారు. హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సన్న బియ్యం పథకాన్ని కేంద్రం అమలు చేస్తోందని, రాష్ట్రం వాటా కిలోకు కేవలం రూ.15 మాత్రమేనని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో అమలవుతున్న ఒకే ఒక్క పథకం 'ఉచిత బస్సు' మాత్రమేనని చెప్పారు."సన్న బియ్యం పథకం కాంగ్రెస్‌ది కాదు. సీఎంకు దమ్ముంటే బియ్యం పథకం ఆపిచూడండి. బియ్యంపై కేజీకి కేంద్రం రూ.42 ఇస్తోంది. రాష్ట్రం వాటా రూ.15 మాత్రమే. సన్న బియ్యం పథకం ఎవరిదో కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పాలి. దేశవ్యాప్తంగా ఉచిత బియ్యం పథకం అమలు చేస్తున్నాం. సీఎం వ్యాఖ్యలపై భాజపా తరఫున ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశాం. ఓటు వెయ్యకపోతే పథకం ఆపేస్తామని బెదిరించడం ఎన్నికల నియమావళికి వ్యతిరేకం" అని కిషన్‌రెడ్డి అన్నారు.

## తొక్కిసలాట ఘటనను వైకాపా రాజకీయంగా వాడుకుంటోంది: మంత్రి సంధ్యారాణి

మొదటి పేజీ తరువాయి

మానవత్వానికి విరుద్ధమని మండిపడ్డారు. తొక్కిసలాటపై విచారణకు ఇప్పటికే ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని గుర్తుచేశారు. బాధిత కుటుంబాల బాధను అర్థం చేసుకుని అన్ని వర్గాలు ఐక్యంగా నిలిచి సహాయం చేయాలన్నారు. దుఃఖంలో ఉన్న కుటుంబాల పట్ల వైకాపా నేతలు అనవసర ప్రచారాలు చేయడం దారుణమని చెప్పారు. ప్రజల భద్రత తమ ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమన్నారు.

ఘటనాస్థలాన్ని పరిశీలించిన మంత్రి ఆనం

తొక్కిసలాట నేపథ్యంలో దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఘటనాస్థలాన్ని పరిశీలించారు. స్థానిక ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను ఆయన పరామర్శించారు. వారికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులను మంత్రి ఆదేశించారు.

## కూటమి ప్రభుత్వంపై బురద జల్లేందుకే వైకాపా నేతల నకిలీ మద్యం కుట్ర: మంత్రి అనగాని

మొదటి పేజీ తరువాయి

అమరావతి: నకిలీ మద్యం కేసులో మాజీ మంత్రి, వైకాపా నేత జోగి రమేశ్ రెడ్ హ్యాండెడ్‌గా దొరికిపోయారని మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. గతంలో అమర్నాథ్ గౌడ్‌ను వైకాపా నేతలు పెట్రోల్ పోసి తగులబెట్టినప్పుడు కనిపించని కులం.. జోగిరమేశ్‌కు ఇప్పుడు కనిపిస్తోందా అని ప్రశ్నించారు. నకిలీ మద్యం కేసులో ఏ1 నిందితుడు జనార్దనరావుతో ఆయనకు ఉన్న సంబంధాలు బట్టబయలు అయ్యాయన్నారు. జోగి రమేశ్ ఆదేశాలతోనే నకిలీ మద్యం తయారు చేశానని జనార్దనరావు చెప్పిన విషయం వాస్తవం కాదా? అని నిలదీశారు. "ఈ కేసులో ఎంతటివారున్నా చట్టం తన పని తాను చేసుకుపోతుంది. నకిలీ మద్యం గుట్టు విప్పుతుంటే వైకాపా నాయకుల బండారం బట్టబయలవుతోంది. దొంగిలించిన సొమ్మును బందిపోట్లు అడవిలో దాచినట్లు ఆ పార్టీ నేతలు ఆఫ్రికా దేశాల్లో పెట్టుబడులు పెట్టారు. కూటమి ప్రభుత్వంపై బురద జల్లేందుకే వైకాపా నేతల నకిలీ మద్యం కుట్ర జరిగింది. నకిలీ మద్యం మాటే వినిపించకుండా ప్రతి బాటిల్ స్కాన్ చేసి అమ్మే ఏకైక రాష్ట్రం ఏపీ" అని అనగాని సత్యప్రసాద్ అన్నారు.

## సీపీ బ్రౌన్ గ్రంథాలయాన్ని అభివృద్ధి చేసేందుకు సాహితీవేత్తలు కృషి చేయాలి: వెంకయ్యనాయుడు




కడప: తెలుగువారు ఏ ప్రాంతంలో ఉన్నా మాతృభాషలో మాట్లాడటాన్ని అలవాటు చేసుకోవాలని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు కోరారు. ఉత్తర ప్రత్యుత్తరాలు తెలుగులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాలను ఆయన కోరారు. కడపలోని సీపీ బ్రౌన్ గ్రంథాలయంలో డాక్టర్ జానమద్ది హనుమచ్ఛాస్త్రి శతజయంతి ముగింపు ఉత్సవాల్లో వెంకయ్యనాయుడు పాల్గొని మాట్లాడారు. తెలుగు భాష కోసం సీపీ బ్రౌన్ తన జీతాన్ని జీవితాన్ని త్యాగం చేస్తే.. కడపలో ఆయన పేరుతో గ్రంథాలయం నెలకొల్పేందుకు హనుమచ్ఛాస్త్రి విశేషంగా కృషి చేశారని కొనియాడారు. సీపీ బ్రౌన్ గ్రంథాలయాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు సాహితీవేత్తలంతా కృషి చేయాలని కోరారు. జానమద్ది సాహితీ పీఠం పేరుతో ఆయన కుమారుడు, ట్రస్టీ విజయ్ భాస్కర్ ఏటా తెలుగు సాహితీవేత్తలను సత్కరించడం చాలా సంతోషకరమన్నారు.

ఈ కార్యక్రమంలో హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జ్యోతిర్మయి తెలుగులో చక్కగా మాట్లాడటం సంతోషంగా ఉందని వెంకయ్య అన్నారు. ఈ సందర్భంగా ప్రముఖ పంచ సహస్రావధాని మేడసాని మోహన్, కర్ణాటకలో 20లక్షల పుస్తకాలతో గ్రంథాలయం ఏర్పాటు చేసిన అంకె గౌడ, ప్రముఖ రంగస్థల నటుడు గుమ్మడి గోపాలకృష్ణ, ప్రముఖ సాహితీవేత్త అనంత పద్మనాభరావులను సత్కరించారు. అంతకుముందు సీపీ బ్రౌన్ గ్రంథాలయాన్ని వెంకయ్యనాయుడు సందర్శించారు. అక్కడ ఉన్న పుస్తకాలు, తాళపత్ర గ్రంథాల గురించి అడిగి తెలుసుకున్నారు. గ్రంథాలయ అభివృద్ధికి స్వర్ణ భారత్ ట్రస్ట్ తరఫున ఆయన రూ.5లక్షల విరాళం ప్రకటించారు.

## కూటమి ప్రభుత్వంపై బురద జల్లేందుకే వైకాపా నేతల నకిలీ మద్యం కుట్ర: మంత్రి అనగాని



అమరావతి: నకిలీ మద్యం కేసులో మాజీ మంత్రి, వైకాపా నేత జోగి రమేశ్ రెడ్ హ్యాండెడ్‌గా దొరికిపోయారని మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. గతంలో అమర్నాథ్ గౌడ్‌ను వైకాపా నేతలు పెట్రోల్ పోసి తగులబెట్టినప్పుడు కనిపించని కులం.. జోగిరమేశ్‌కు ఇప్పుడు కనిపిస్తోందా అని ప్రశ్నించారు. నకిలీ మద్యం కేసులో ఏ1 నిందితుడు జనార్దనరావుతో ఆయనకు ఉన్న సంబంధాలు బట్టబయలు అయ్యాయన్నారు. జోగి రమేశ్ ఆదేశాలతోనే నకిలీ మద్యం తయారు చేశానని జనార్దనరావు చెప్పిన విషయం వాస్తవం కాదా? అని నిలదీశారు. "ఈ కేసులో ఎంతటివారున్నా చట్టం తన పని తాను చేసుకుపోతుంది. నకిలీ మద్యం గుట్టు విప్పుతుంటే వైకాపా నాయకుల బండారం బట్టబయలవుతోంది. దొంగిలించిన సొమ్మును బందిపోట్లు అడవిలో దాచినట్లు ఆ పార్టీ నేతలు ఆఫ్రికా దేశాల్లో పెట్టుబడులు పెట్టారు. కూటమి ప్రభుత్వంపై బురద జల్లేందుకే వైకాపా నేతల నకిలీ మద్యం కుట్ర జరిగింది. నకిలీ మద్యం మాటే వినిపించకుండా ప్రతి బాటిల్ స్కాన్ చేసి అమ్మే ఏకైక రాష్ట్రం ఏపీ" అని అనగాని సత్యప్రసాద్ అన్నారు.

# పాక్‌లో ఉగ్రస్థావరాలపై బాంబులు..

మొదటి పేజీ తరువాయి

తేజస్వీ యాదవ్‌ను ముఖ్యమంత్రి అభ్యర్థిగా అంగీకరించేందుకు హస్తం పార్టీ ఎప్పుడూ సిద్ధంగా లేదు. కానీ.. కాంగ్రెస్ తలపై తుపాకీ ఎక్కుపెట్టి మరీ ఆర్జేడీ ఆ అవకాశాన్ని దక్కించుకుంది. ఎన్నికల అనంతరం ఆ పార్టీల నేతలు పరస్పరం పోట్లాడుకుంటారు. మహా కుంభమేళాను ఇరు పార్టీల నేతలు అవమానించారు. ఓ కాంగ్రెస్ నేత ఛఠ్ పూజను అపహాస్యం చేశారు. ఇకపై ఎవరూ అలా చేసేందుకు ధైర్యం చేయనంతగా వారికి గుణపాఠం నేర్పాలి"

"జాతీయ భద్రత, సైన్యానికి మా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోంది. 'వన్ ర్యాంక్ వన్ పెన్షన్'ను అమలు చేస్తోంది. జమ్మూకశ్మీర్‌లో ఆర్టికల్ 370ని రద్దు చేశాం. ఉగ్రవాదులను వారి గడ్డపైనే శిక్షించాలని ప్రతిజ్ఞ చేశాం. 'ఆపరేషన్ సిందూర్' రూపంలో దాన్ని నెరవేర్చాం. పొరుగు దేశంలోని ఉగ్రస్థావరాలపై దాడులు చేస్తున్నప్పుడు.. కాంగ్రెస్ రాజకుటుంబానికి నిద్ర కరవైంది. 'ఆపరేషన్ సిందూర్' షాక్ నుంచి పాక్, కాంగ్రెస్‌లు ఇంకా కోలుకోలేదు" అని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

**'చొరబాటుదారులను తరిమికొట్టాలి'..**

ఇందిరా గాంధీ హత్య అనంతరం చెలరేగిన హింసను ప్రస్తావిస్తూ.. "1984లో దాదాపు ఇదే సమయంలో దిల్లీలో సిక్కులను ఊచకోత కోశారు. ఈ మారణహోమం విషయంలో కాంగ్రెస్ ఇంకా క్షమాపణ చెప్పలేదు. దోషులను ప్రోత్సహిస్తోంది" అని ఆరోపించారు. రాహుల్ గాంధీ చేపట్టిన 'ఓటరు అధికార్ యాత్ర'ను పరోక్షంగా ఉటంకిస్తూ.. చొరబాటుదారులను కాపాడేందుకే ఈ ర్యాలీ నిర్వహించారని, వారిని తరిమికొట్టాలన్నారు. ఎన్డీయే మేనిఫెస్టోలో నిజాయతీ, దార్శనికత కనిపిస్తోందని, ప్రతిపక్షాల హామీల పత్రం మొత్తం అబద్ధాలతో నిండి ఉందని విమర్శించారు.

# చెరువులోకి దిగి.. రాహుల్ గాంధీ చేపల వేట

మొదటి పేజీ తరువాయి

అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ బిహార్‌లో పర్యటిస్తున్నారు. ఈ క్రమంలోనే బెగుసరాయ్ జిల్లాలో ఆయన మత్స్యకారులతో కలిసి చేపల వేట నిర్వహించారు. దీనికి సంబంధించిన దృశ్యాలను కాంగ్రెస్ పార్టీ 'ఎక్స్' వేదికగా పోస్ట్ చేసింది.

మాజీ మంత్రి, వికాస్‌శీల్ ఇన్సాన్ పార్టీ వ్యవస్థాపకుడు, విపక్ష కూటమి డిప్యూటీ సీఎం అభ్యర్థి ముకేశ్ సాహ్నీతో కలిసి రాహుల్ గాంధీ బోటు సాయంతో ఓ చెరువులోకి వెళ్లారు. ఈ క్రమంలోనే చేపలు పట్టేందుకుగానూ ముకేశ్ సాహ్నీ నీళ్లలోకి దిగి వలవేశారు. కాసేపటికి రాహుల్ గాంధీ సైతం నీళ్లలో దూకారు. మత్స్యకారులతో కలిసి చేపలు పట్టారు. ఈత కొట్టారు.

ఈ క్రమంలోనే రాహుల్ గాంధీ జాలర్లతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నట్లు కాంగ్రెస్ తెలిపింది. వేట నిషేధిత కాలంలో మత్స్యకారుల కుటుంబాలకు రూ.5 వేల చొప్పున ఆర్థిక సాయం, బీమా సదుపాయం, చేపల మార్కెట్‌ల ఏర్పాటు, మత్స్య సంపద కోసం జలవనరుల పునరుద్ధరణ వంటి హామీలు ఇచ్చినట్లు వెల్లడించింది.

# 'సీఎంఎస్-03' ప్రయోగం విజయవంతం..

మొదటి పేజీ తరువాయి

భారత అంతరిక్ష పరిశోధన సంస్థ నిర్వహించిన 'సీఎంఎస్-03' ప్రయోగం విజయవంతమైంది. 'ఎల్‌వీఎం3-ఎం5' వాహక నౌక ద్వారా ఈ సమాచార ఉపగ్రహాన్ని జియో సింక్రోనస్ ట్రాన్స్‌ఫర్ ఆర్బిట్ (జీటీవో)లోకి శాస్త్రవేత్తలు విజయవంతంగా ప్రవేశపెట్టారు. ఈ మేరకు ఇస్రో ఛైర్మన్ నారాయణన్ ప్రకటన చేశారు. శ్రీహరికోటలోని సతీశ్ ధవన్ స్పేస్ సెంటర్ షార్ నుంచి ఆదివారం సాయంత్రం 5.26 నిమిషాలకు ఈ రాకెట్ నింగిలోకి దూసుకెళ్లింది. ఈ ఉపగ్రహం బరువు 4,410 కిలోలు. భారత భూభాగం నుంచి స్వదేశీ రాకెట్ ద్వారా ఈ కక్ష్యలోకి ప్రయోగించిన శాటిలైట్లన్నింటిలోకీ ఇదే అత్యంత బరువైనది.

"సీఎంఎస్-03 ప్రయోగం విజయవంతం కావడం ఆనందంగా ఉంది. ఇందులో కీలకపాత్ర పోషించిన అందరికీ అభినందనలు. ఈ ప్రయోగంతో భారత్ మరో ఘనత సాధించింది. శాస్త్రవేత్తలు, సిబ్బంది కృషి వల్లే ఇదంతా సాధ్యమైంది. ఆత్మనిర్భర్ భారత్ దిశగా ఇస్రో అడుగులు వేస్తోంది" అని ఇస్రో ఛైర్మన్ నారాయణన్ తెలిపారు.

మన సాగరశక్తికి నింగి నుంచి దన్ను

సీఎంఎస్-03 ఉపగ్రహం ద్వారా సమాచార వ్యవస్థ మెరుగుపడటంతో పాటు సముద్ర వాతావరణ పరిస్థితులను తెలుసుకునే వెసులుబాటు కలగనుంది. ప్రధానంగా భారత నౌకాదళం కోసం దీన్ని రూపొందించారు. సాగర జలాల్లో మోహరించిన మన యుద్ధనౌకలు, జలాంతర్గాములు, భూ నియంత్రణ కేంద్రాలతో భద్రమైన కమ్యూనికేషన్లు సాగించేందుకు ఈ శాటిలైట్ తోడ్పాటు అందిస్తుంది. భారత తీరం నుంచి 2వేల కిలోమీటర్ల దూరం వరకూ విస్తరించిన సాగరజలాల్లో సేవలు అందించగలదు. దీన్ని జీశాట్-7ఆర్ అని కూడా పిలుస్తారు. 2013 నుంచి సేవలు అందిస్తున్న జీశాట్-7 స్థానంలో దీన్ని ప్రయోగించారు.

# ఏపీ సీఎం చంద్రబాబు దంపతులకు లండన్‌లో ఘన స్వాగతం

మొదటి పేజీ తరువాయి

హెరిటేజ్ ఫుడ్స్‌కు 'ఎక్సలెన్స్ ఇన్ కార్పొరేట్ గవర్నెన్స్' విభాగంలో గోల్డెన్ పీకాక్ అవార్డునూ ఆ సంస్థ ఎండీ హోదాలో అదే వేదికపై భువనేశ్వరి అందుకోనున్నారు. ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా ప్రజాసేవ, సామాజిక సాధికారతకు పాటుపడుతున్నందుకు భువనేశ్వరిని విశిష్ట వ్యక్తిగా గుర్తిస్తూ ఐఓడీ సంస్థ డిస్టింగ్విష్డ్ ఫెలోషిప్ అవార్డును అందిస్తోంది. ఈ కార్యక్రమం లండన్‌లోని గ్లోబల్ కన్వెన్షన్‌లో జరగనుంది. గతంలో మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం, హిందూజా గ్రూప్ కో ఛైర్మన్ గోపీచంద్, ఆదిత్య బిర్లా సెంటర్ ఫర్ కమ్యూనిటీ ఇనిషియేటివ్స్ ఛైర్‌పర్సన్ రాజశ్రీ బిర్లా తదితరులు ఈ అవార్డును అందుకున్నారు. వ్యక్తిగత పర్యటన తర్వాత సీఎం లండన్ పారిశ్రామికవేత్తలు, ప్రవాసాంధ్రులతో భేటీ అవుతారు. విశాఖలో జరగనున్న సీఐఐ భాగస్వామ్య సదస్సుకు వారిని ఆహ్వానిస్తారు. నవంబరు 6న ఆయన తిరిగి అమరావతికి చేరుకుంటారు.

# కోకాపేటలో మున్నూరుకాపు భవననిర్మాణం పూర్తి చేస్తాం:

మొదటి పేజీ తరువాయి



ప్రతి 100 ఓటర్లకు ఒక ఇన్‌ఛార్జిని నియమించాలి మరోవైపు యూసుఫ్‌గూడా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డివిజన్ ఇన్‌ఛార్జి, ముఖ్య నేతలతో మంత్రులు పొన్నం ప్రభాకర్, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమావేశమయ్యారు. ఉప ఎన్నికలో పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు మద్దతుగా ప్రచారం వేగవంతం చేయాలని దిశానిర్దేశం చేశారు. యూసుఫ్‌గూడా డివిజన్‌లో డోర్ టు డోర్ ప్రచారం నిర్వహించాలని, ఇంటింటికీ ప్రజాపాలన ప్రభుత్వంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను వివరించాలని సూచించారు. ప్రతి 100 ఓటర్లకు ఒక ఇన్‌ఛార్జిని ఏర్పాటు చేసి..వాళ్లంతా ఓటు వేసేలా కార్యాచరణ చేపట్టాలన్నారు.

# జోగి రమేష్ చట్టానికి అతీతుడా?.

**చట్టం ముందు బిసి కార్డు పనిచేయదు తమ్ముళ్లు...**



ఒంటిమిట్ట, జన సముద్రం న్యూస్, నవంబర్ 2: మాజీ మంత్రి వైఎస్ఆర్సిపి నాయకుడు జోగి రమేష్ ను నకిలీ మద్యం కేసులో సి ట్ అధికారులు, అన్ని ఆధారాలు సేకరించిన తర్వాతే అరెస్ట్ చేయడం జరిగిందని రాష్ట్ర కల్లుగీత కార్మికుల సహకార ఆర్థిక సంస్థ మాజీ డైరెక్టర్ కొమరా వెంకట నరసయ్య అన్నారు. ఒంటిమిట్టలో ఆదివారం విలేకరులతో వెంకట నరసయ్య మాట్లాడుతూ, మంత్రి పదవి కోసం మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇంటిపై రౌడీ మూకలను వేసుకొని దండ యాత్ర చేసినట్లుగా దాడి చేసిన జోగి రమేష్ పై అప్పటి జగన్ రెడ్డి ప్రభుత్వం కనీసం కేసు కూడా నమోదు చేయలేదనే విషయం వైఎస్ఆర్ సీపీ నాయకులు బుద్ధి తెచ్చుకుని గ్రహించాలని అన్నారు. జోగి రమేష్ దండయాత్రకు సంతోషించిన జగన్ రెడ్డి తన మంత్రివర్గంలో మంత్రిగా చేర్చుకున్నారని ఈ విషయాన్ని రాష్ట్ర ప్రజలందరూ చూశారని అన్నారు. ఈరోజు నకిలీ మద్యం కేసులో ఏ వన్ గా ఉన్నా జనార్దన్ రావు ఇచ్చిన స్టేట్మెంట్ మేరకు ఆధారాలు అన్ని సరి చూసుకున్న తర్వాతే నోటీస్ ఇచ్చి అరెస్ట్ చేయడం జరిగిందన్నారు. కాగా జోగి రమేష్ తన సామాజిక వర్గానికి కాకుండా రాష్ట్రస్థాయి బిసి నాయకుడుగా ఫోకస్ చేస్తూ, వైఎస్ఆర్సిపి పార్టీ బిసి కార్డు ప్రయోగాన్ని ప్రజలపై ప్రయోగించి బీసీ సామాజిక వర్గాన్ని రెచ్చగొట్టాలని చూడడం నీతి బాహ్యమైన వైయస్సార్ పార్టీ రాజకీయాలకు నిదర్శనం అన్నారు. ఈడిగ, గౌడ, శెట్టిబలిజ, సామాజిక వర్గాల పైన జోగి రమేష్ కు ఎలాంటి పేటెంట్ హక్కు లేదని

తీవ్రంగా విమర్శించారు. అమర్నాథ్ గౌడ్ అనే బాలుడిని వైయస్సార్ పార్టీకి చెందిన వెంకటేశ్వర రెడ్డి, మరికొందరు దారుణంగా హత్య చేస్తే, కనీసం జరిగిన అక్రమాన్ని ఖండించకుండా, ఈ పెద్ద మనిషి జోగి రమేష్ కానీ , ప్రస్తుతం మాట్లాడుతున్న వైయస్సార్ పార్టీ బీసీ నాయకులు ఏ మూల కూర్చున్నారో రాష్ట్ర ప్రజలందరికీ తెలుసని ఆయన అన్నారు. గురువింద గింజ తన నలుపు తాను ఎరుగునట్లుగా బీసీ కార్డును అక్రమంగా ఉపయోగించాలని చూస్తున్న వైఎస్సార్ పార్టీ దివాలాకో రు రాజకీయాలకు కాలం చెల్లిందని ఆయన అన్నారు. స్థిరంగా ఉన్న రాష్ట్ర రాజకీయాల్లో అలజడి రేపాలనే దురుద్దేశంతో జోగి రమేష్ రూపొందించిన కుట్రలో తనకు తాను ఇరుక్కుపోయారని విమర్శించారు.

## శ్రీ అయ్యప్పస్వామి ఆలయంలో 18వ రోజు అన్నదానం సందర్భంగా తేతలి సుబ్బారెడ్డి శ్రీమతి సత్య శ్రీలక్ష్మిదంపతుల చేతులు మీదుగా స్వాములుకి అన్నదానం





జనసముద్రంన్యూస్:బిక్కవోలునవంబర్:02 తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజికవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలో శ్రీ అయ్యప్పస్వామి వారి ఆలయం లో గత 15 సంవత్సరాలుగా మాల ధరించిన స్వాములుకి ఉదయం వడి మధ్యాహ్నం భిక్ష సాయంత్రం వడి దాతలు సహకారం తో ఏర్పాటు చేయడం జరుగుతుంది.ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా కమిటీ వారు ఏర్పాటు చేశారు. 18వరోజు అన్నదానకార్యక్రమంలో భాగంగా తేతలి సుబ్బారెడ్డి శ్రీమతి సత్యశ్రీలక్ష్మి దంపతులు వారి కుమార్తె హరికా ఊర్మిళ మరియు వారి కుటుంబసభ్యులుతో స్వాములు కి అన్నదానం జరిపించారు.ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ సబ్బేళ్ళ రామారెడ్డి(గురుస్వామి)మాట్లాడుతూ ఈ రోజు అన్నదానంలో సుమారుగా 130 మంది స్వాములు పాల్గొన్నారు అని ఈ సందర్భంగా అన్నదాతలుకి ధన్యవాదాలు తెలియజేసారు. అలాగే ఆలయం పునర్నిర్మాణంలో ఉన్నది అని భక్తులు తమ వంతు సహాయసహకారాలు అందజేసి ఆలయ అభివృద్ధికి సహకరించాలి అని

## స్వర్గీయ కేంద్ర మాజీ మంత్రి ఎర్రం నాయుడు 13వ వర్ధంతి....

# నివాళులర్పించిన వెలమ యూత్

జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. నవంబర్.02.

ఉన్నత విలువలకు ప్రతిరూపం ఎర్రం నాయుడు: వెలమ యూత్



కేంద్ర మాజీ మంత్రి స్వర్గీయ కింజరాపు ఎర్రం నాయుడు 13వ వర్ధంతి కార్యక్రమాలు వెలమ యూత్, వెలమ సంక్షమ సంఘం సభ్యులు తెలుగుదేశం,కూటమి పార్టీల ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం జరిగాయి. వర్ధంతి కార్యక్రమంలో భాగంగా నీలామహల్ రోడ్డులోని ఎర్రం నాయుడు విగ్రహానికి వెలమ యూత్ సభ్యులు రెడ్డి షణ్ముఖ్, తెర్లి రాజేష్, గొర్రెల నరేంద్ర కుమార్, వెలమల పవన్, తేలు శ్రీను,బడబాల హరి జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, టిడిపి నాయకులు వెనిగండ్ల రామకృష్ణ, బీసీ సంఘాల నాయకులు, కూటమి నేతలు నివాళులు అర్పించారు.

**అనంతరం వెలమ యూత్ సభ్యులు మాట్లాడుతూ...**

ప్రజా సేవలో నిబద్ధత, నిజాయితీ, ఆత్మీయత ఉన్న నాయకుడు ఎర్రం నాయుడని కొనియాడారు.

ఎర్రన్న ఆశయాలు కొనసాగిస్తామని తెలిపారు. బడుగు బలహీన వర్గాల నాయకుడైన ఎర్రం నాయుడు.. దివంగత ఎన్టీఆర్ ఆశయ సాధనకు పనిచేశారని పేర్కొన్నారు.ఉన్నత విలువలకు ప్రతిరూపంగా, రాష్ట్ర రాజకీయాల్లోనే కాకుండా.. ఉత్తమ పార్లమెంటేరియన్ గా జాతీయ రాజకీయాల్లో సైతం తనదైన ముద్ర వేసిన తెలుగుతేజం, ఎర్రం నాయుడు నేటి తరానికి ఆదర్శప్రాయులని కూటమి నాయకులు కొనియాడారు.

వర్ధంతి కార్యక్రమంలో వెలమ యూత్ సభ్యులు రెడ్డి షణ్ముఖ్, గొర్రెల నరేంద్ర కుమార్, తెర్లి రాజేష్, వెలమల పవన్ కుమార్, తేలు శ్రీనివాస్, చక్రి, శ్రీరామ్, అనామయ్య, అయ్యప్ప, చుక్క నాగరాజు,సంభంగి శివ శంకర్ వెలమ సంఘం పెద్దలు,పలు బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## రహదారి లేని గొడుగులమ్మ బంధ గ్రామం- ఆధునిక యుగంలోనూ ఆదివాసీల దుర్భర జీవనం.

కొయ్యూరుజనసముద్రం న్యూస్. అక్టోబర్,తేది2



అల్లూరి జిల్లా, కొయ్యురు మండలం ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పరుగులు పెడుతున్న సమాజంలోనూ కొందరు ఇప్పటికీ మూల అవసరాలకే దూరంగా జీవిస్తున్నారు. అల్లూరి జిల్లా, కొయ్యూరు మండలంలోని మంప పంచాయతీ పరిధిలో ఉన్న గొడుగులమ్మ బంధ గ్రామ ఆదివాసీల పరిస్థితి ఈ రోజుకీ దయనీయంగా ఉంది.సుమారు 50 ఏళ్లుగా అక్కడ స్థిర నివాసముంటున్న 30 పీవీటీజీ కుటుంబాలు నేటికీ రహదారి, తాగునీరు,వైద్య సదుపాయాలు వంటి కనీస వసతులను కూడా నోచుకోలేకపోతున్నాయి. గ్రామానికి చేరుకోవాలంటే అల్లూరి సీతారామరాజు గోలి దగ్గర నుంచి నాలుగు కిలోమీటర్లు నడిచి వెళ్లాలి.రహదారి లేక డోలిమోతలే ఆధారం,తిండి గింజలు,రేషన్ సరుకులు,అంగన్వాడీ సామగ్రి వంటి వాటిని గుర్రలపై మోసుకెళ్లడం గ్రామస్థుల దినచర్యగా మారిపోయింది.గ్రామ యువకుడు రేషన్ తీసుకోవడం కోసం లేదా అవసరమైన వస్తువుల కోసం మంప గ్రామానికి బయలుదేరితే, కొండలు ఎక్కుతూ బరువులు మోసి తీవ్ర శ్రమ పడాల్సిన పరిస్థితి.రహదారి లేక ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నవారికి వైద్య సేవలు అందించడం దాదాపు అసాధ్యం అవుతోంది. ప్రభుత్వానికి, స్థానిక అధికారులకు అనేకసార్లు విన్నవించిన ఫలితం లేకపోయిందని గ్రామ యువకులు గెమ్మెలి సత్తిబాబు,కామేశ్వరరావు,లక్ష్మణరావు, బింగునాయుడు తదితరులు ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వ ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు దయ చూపి రోడ్లు వేయించి, కనీస వసతులు కల్పించాలని కోరుతున్నారు.

### కాలేపల్లి రెడ్డప్ప రెడ్డి కుమారుడు వివాహ రిసెప్షన్ కార్యక్రమంలో పాల్గొన్న మండిపల్లి హరితమ్మ



చిన్నమండెం జనసముద్రం న్యూస్ నవంబర్ 2

ఆదివారం రోజు మధ్యాహ్నం చిన్నమండెం మండలంలోని టి.సాకిబండ గ్రామం అంపాబత్తినివారిపల్లెలో గల టిడిపి కార్యకర్త కాలేపల్లి రెడ్డప్పరెడ్డి కుమారుడు వివాహ రిసెప్షన్ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సతీమణి హరితమ్మ ... ఈ కార్యక్రమంలో మండల మరియు గ్రామ టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రసిద్ధ బోయకొండ పుణ్య క్షేత్రం ముందు అన్యమత స్తు ల కొత్తరకం దందా

**బహిరంగ ప్రదేశం లో కోడి బిస్మిల్లా జెస్తున్న ముస్లిం వ్యక్తి.**



జనసముద్రం న్యూస్, మదనపల్లి, నవంబర్ 2:-

కర్ణాటక రాష్ట్రం నుండి మరియు పలు రాష్ట్రాల నుండి శ్రీ బోయకొండ గంగమ్మ ఆలయం లో అమ్మ వారి దర్శనం కొరకు వస్తున్న హిందువులు.భక్తి శ్రద్ధ లతో మొక్కులు తీర్చుకొనే జంతువు లను ముస్లిం లు బిస్మిల్లా చేయడం పై మండి పడుతున్నారు.బిస్మిల్లా ను ఖండిస్తున్న అమ్మా వారి భక్తులు.అధికారులు మరియు ప్రజా ప్రతినిధులు ముస్లిం లు బిస్మిల్లా చేయకుండా ఆలయం వద్ద చర్యలు తీసుకోవాలని కోరిన భక్తులు.

## 13వ వార్డు లో జరిగిన ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమం



జనసముద్రంన్యూస్, మాచర్ల, నవంబర్ 2

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత, మాచర్ల నియోజకవర్గ శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆదేశాల మేరకు మాచర్ల పట్టణంలోని 13వ వార్డులో పింఛన్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మంజుల వెంకటేశ్వర్లు, 60వ బూత్ ఇంచార్జ్ మంజుల చెన్నయ్య పాల్గొనడం జరిగింది.

## ఏపీ రాష్ట్ర అవతరణ దినోత్సవ శు భాకాంక్షలు తెలిపిన రొండి ఆంజినేయులు

జనసముద్రంన్యూస్, వెల్దుర్తి మండలం, నవంబర్ 2





పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండల టిడిపి క్లస్టర్ ఇంఛార్జ్ రొండి ఆంజినేయులు(పట్లవీడు గ్రామం) రాష్ట్ర ప్రజలకు, వెల్దుర్తి మండల టిడిపి నాయకులకు, కార్యకర్తలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం కోసం ఆత్మ బలిదానం చేసిన పొట్టి శ్రీరాములు ప్రతి ఒక్కరికీ ఆదర్శం అని అన్నారు.

## 13వ వార్డలో ప్రజల సమస్యల్ని స్వయంగా పరిష్కారం చేసిన మంజుల వెంకటేశ్వర్లు



జనసముద్రంన్యూస్ , మాచర్ల,నవంబర్ 2

ప్రియతమనేత,మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం మాచర్ల పట్టణంలోని 13వ వార్డు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను మాజీ కౌన్సిలర్ మంజుల వెంకటేశ్వర్లు తెలుసుకుని దగ్గరుండి పరిష్కరించటం జరిగింది.

## కారంపూడి లో జరిగిన "ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణి" కార్యక్రమం

జనసముద్రంన్యూస్, కారంపూడి, నవంబర్ 1



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మాచర్ల నియోజకవర్గ శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆదేశాల మేరకు కారంపూడి పట్టణం లో "ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ" కార్యక్రమం శనివారం జరిగింది. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బందితో పాటు కారంపూడి తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు గొల్ల సురేష్, కారంపూడి పట్టణ తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు కటికల బాలకృష్ణ ,మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు తండా మస్తాన్ జాని , యూనిట్ ఇంఛార్జ్ మీరావలి పాల్గొని ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు అందజేశారు .

# అర్బన్ బ్యాంక్ ఎన్నికల్లో నైతిక విజయం మా ప్యానల్ దే

**కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజక వర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు**



జనసముద్రం న్యూస్ కరీంనగర్ నవంబర్02

అర్బన్ బ్యాంక్ ఎన్నికల్లో నైతిక విజయం మా ప్యానెల్ దేనని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. కర్ర రాజశేఖర్ పానెల్ బీఆర్ఎస్ బిజెపితో అపవిత్ర పొత్తు పెట్టుకున్నారని ఆరోపించారు. కొద్ది ఓట్ల తేడాతోనే తమ ప్యానల్ అభ్యర్థులు ఓడిపోయారని తెలిపారు. అనైతిక చర్యలతోనే కర్ర రాజశేఖర్ ప్యానల్ గెలుపొందిందని పేర్కొన్నారు. కర్ర రాజశేఖర్ వ్యవహారంపై అధిష్టానం పెద్దలకు ఫిర్యాదు చేస్తామని పేర్కొన్నారు. కొత్తపల్లి లోని వెలిచాల ప్రజా కార్యాలయంలో ఆదివారం వెలిచాల రాజేందర్ రావు ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అర్బన్ బ్యాంక్ ఎన్నికల్లో గెలిచిన డైరెక్టర్లు అందరికీ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. అదేవిధంగా తమ ప్యానెల్ గెలుపునకు సహకరించిన అర్బన్ బ్యాంక్ మెంబర్లు ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తమ ప్యానెల్ అభ్యర్థులు గట్టి పోటీ ఇచ్చారని కొద్ది ఓట్ల తేడాతో ఓడిపోయారని పేర్కొన్నారు. మా ప్యానల్ అభ్యర్థి లక్ష్మణరాజు తొమ్మిది ఓట్ల తేడాతో ఓడిపోయారని తెలిపారు. బ్యాంక్ ఎన్నికల ద్వారా కాంగ్రెస్ పార్టీ కేడర్లో నూతన ఉత్సాహాన్ని నింపామని చెప్పారు. పార్టీ నాయకులు కార్యకర్తలు ఆత్మస్థైర్యం దెబ్బతినకుండా ఉండేందుకు అర్బన్ బ్యాంక్ ఎన్నికల్లో తమ ప్యానెల్ ద్వారా పోటీ చేశామని పేర్కొన్నారు. మంత్రులు పొన్నం ప్రభాకర్ తుమ్మల నాగేశ్వరరావు విప్ ఆది శ్రీనివాస్ ఆశీస్సులు తీసుకొని బరిలో దిగామని రాజేందర్ రావు తెలిపారు.

# నేను రెండు సార్లు వార్డు మెంబర్ గా అవుషాపూర్ గ్రామానికీ సేవలు అందించాను

**అది బాబాసాహెబ్ అంబేద్కర్ బిక్ష వల్లనే జరిగింది బొడిగె శ్రీనివాస్ గౌడ్ (కార్యదర్శి,బిఆర్ఎస్ పార్టీ,ఘట్‌కేసర్ మండలం)**





మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (నవంబర్.01)

జనసముద్రం న్యూస్ ఘట్కేసర్ లో ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడానికి 238వ వారం నిత్య పూలమాల కార్యక్రమం నిర్వహించబడింది.ఈ ఆదివారం రోజున ముఖ్యఅతిథిగా బొడిగె శ్రీనివాస్ గౌడ్ (కార్యదర్శి, బిఆర్ఎస్ పార్టీ,ఘట్‌కేసర్ మండలం) విచ్చేసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ డా.బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగ స్ఫూర్తిని మనం అందరం ముందుకి తీసుకెళాల్సిన అవసరం ఉంది.భారతదేశం ప్రపంచపటంలో పెట్టడం అంబెద్కర్ కి మాత్రమే జరిగింది.ప్రపంచంలోనే అత్యంత ప్రజాస్వామిక దేశం భారతదేశం నిలిపిన వ్యక్తి.సామజిక అణిచివేతలని,అంటరానితనాన్ని,అణిచివేత నిర్మూలనకి అంబెద్కర్ చేసిన కృషి అధ్బుత్భుతం.ఆయన ఒక సామాజిక సంస్కర్త,సామజిక తత్వవేక్త అని కీర్తించారు.బీసీ,ఎస్సి,ఎస్టి,మైనారిటీ మరియు అగ్రవర్ణాల్లోని పేదలకు అందరూ కలిస్తే బహుజన రాజ్యాధికారం వస్తది అని తెలియజేసారు.ఈ విధమైన కార్యక్రమాలతో ప్రజలని చైతన్య పరుస్తున్న యం.అరుణ్ కుమార్ కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.1948 నవంబరు 4న భారత రాజ్యాంగ పరిషత్తులో డా.బాబాసాహెబ్ అంబెద్కర్ భారత రాజ్యాంగము ముసాయిదా డా.రాజేంద్ర ప్రసాద్ (రాష్ట్రపతి)కి సమర్పించి 77 సంవత్సరాలు గడుస్తున్నా సందర్భంగా భారత రాజ్యాంగం రూపొందించటానికి అంబెద్కర్ చేసిన కృషిని గుర్తు చేశారు యం.అరుణ్ కుమార్.ఈ కార్యక్రమంలో మేకల దాసు(అంబెద్కర్ యువజన సంఘము),కె.నర్సింగ్ రావు,బండారి రాందాస్ (అద్యక్షులు,అంబేద్కర్ యువజన సంఘం, ఈడబ్లుఈస్ కాలనీ),కె.సత్యం,మీసాల రాజేష్ కుమార్ (అధ్యక్షులు,బిఆర్ఎస్ పార్టీ,ఎస్సి సెల్,పోచారం మున్సిపాలిటీ),తల్కా రాములు,బాలానగర్ సురేష్ గౌడ్,ఇ జగదీష్,తోక రాజు,గంగారాం అంజయ్య,టి శ్రీరామ్,ఎస్.కృష్ణం రాజు,ఎం సంతోష్,సి ఆనంద్,సి నిఖిల్,ఇ విష్ణు,డి శివ కృష్ణ,సి ముఖేష్,లలిత్,ప్రసాద్ రావు తదితరులు పాల్గొన్నారు.

# తైక్వాండో మార్షల్ ఆర్ట్స్ నేటి సమాజంలో ఆత్మ రక్షణకు ఎంతగానో ఉపయోగపడుతుంది




జనసముద్రం న్యూస్ కరీంనగర్ నవంబర్02

కరీంనగర్ జిల్లా తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో కరీంనగర్ లో గల ఓవెల్స్ పాఠశాలలో తైక్వాండో కలర్ బెల్ట్ గ్రేడింగ్ పరీక్షను నిర్వహించారు. ఇందులో సుమారు 50 మంది బాల,బాలికలు పాల్గొని వారి యొక్క ప్రతిభను కనపరిచి బెల్ట్ లను కైవసం చేసుకున్నారు.ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర తైక్వాండో అసోసియేషన్ కోశాధికారి గందె సంతోష్ ముఖ్యఅతిథిగా హాజరై బెల్ట్ పరీక్షను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్ మాస్టర్ తిరుపతిరెడ్డి మాట్లాడుతూ తైక్వాండో మార్షల్ ఆర్ట్స్ నేటి సమాజంలో ఆత్మ రక్షణకు ఎంతగానో ఉపయోగపడుతుంది ముఖ్యంగా బాలికలకు,మహిళలకు ఇది తప్పనిసరిగా అవసరమైనటువంటి యుద్ధ విద్య. తైక్వాండో రిజర్వేషన్ కలిగిన గేమ్ ప్రతి ఒక్కరూ తమ పిల్లలకు సహాయకరంగా ఉంటూ ఈ ఆటను నేర్పించాలని తెలిపారు.

ఇందులో కరీంనగర్ జిల్లా తైక్వాండో అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ ఎస్.సంతోష్, పెద్దపల్లి జిల్లా జనరల్ సెక్రెటరీ ఎన్.సతీష్ కుమార్ ,సిరిసిల్ల కోచ్ శ్రీనివాస్ అలాగే కోచ్ లు, రమేష్ , కరుణాకర్, ఇన్స్ట్రక్టర్ శ్రీనిధి, పార్థు , విహన్ రావ్ , శ్రీకృతి మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారని సూర్య తైక్వాండో కోచ్ పెండ్లి.రాజేందర్ తెలియచేశారు.

# బైక్ ప్రమాదంలో గాయపడి కోమాలోకెళ్లిన బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన తెలంగాణ గల్ఫ్ కార్మికులు సంక్షేమ సమితి



ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ నవంబర్ 02

మంచిర్యాల జిల్లా జన్నారం మండలం తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి రాంపూర్ కమిటీ ఆధ్వర్యంలో రాంపూర్ గ్రామస్తునికి, ఆదివారం రోజు 12వేల రూపాయల ఆర్థిక సాయం అందించం,వివరాల్లోకెళ్తే రోడ్డు ప్రమాదంలో గాయపడి కోమలోకెలిన రాంపూర్ గ్రామస్తుడు కరాజుల రాజేందర్ తండ్రి పొచ్చయ్య కుమారుడు ,వారింది చాలా నిరుపేద కుంటుబం రోజు వారీ కూలీ చేస్తేగాని పుటగడపడం కష్టం, వారికి సేవ భావంతో హాస్పిటల్లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న, తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి సంస్థ సభ్యులు సహకారంతో హాస్పిటల్లో చికిత్స ఖర్చుల కోసం అందించారు,

తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి వ్యవస్థాపకులు కల్లెడ భూమయ్య, మాదాసు రమేశ్ లు మాట్లాడుతూ యువకులు బైక్ పై ప్రయాణం చేసేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు, రాంపూర్ గ్రామం అధ్యక్షులు మాట్లాడుతూ యువత మధ్యామనికి బానిస కావద్దు అని యువకులను కోరారు, మంచిగా చదువుకొని సమాజంలో మంచి పేరు తెచ్చుకోవాలని అన్నారు ఈ ఆర్థిక సహాయనికి సహకరించిన సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు కూడా తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో గ్రామా అధ్యక్షులు సింరికొండ వెంకటేష్,ఉపాధ్యక్షులు మురుకుంట్ల శేఖర్ తదితరులు పాల్గొన్నారు

# చిన్నారిని ఆశీర్వదించిన రామారావు



జనసముద్రం న్యూస్ ఇల్లంతకుంట నవంబర్ 02

ఆదివారం రోజు ఇల్లంతకుంట మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కోడం రజిత శ్రీనివాస్ కుమార్తె నూతన వస్త్ర పుష్పలంకరణ కార్యక్రమానికి హాజరై ఆశీర్వదించిన శ్రీ సీతారామ చంద్రస్వామి దేవస్థానం చైర్మెన్ ఇంగిలే రామారావు. ఈ కార్యక్రమం లో ధర్మకర్తలు గోడిశాల పరమేష్, సింగిరెడ్డి గోపాల్ రెడ్డి, మూడేత్తుల మల్లేష్ మార్కెట్ డైరెక్టర్ ఉప్పుల శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ల్యాబ్ టెక్నీషియన్ ఉరేసుకుని ఆత్మహత్య-మదనపల్లి

జనసముద్రం న్యూస్, మదనపల్లి, నవంబర్, 02:-



అన్నమయ్య జిల్లాలోని మదనపల్లె మండలానికి చెందిన ఓ ల్యాబ్ టెక్నీషియన్ ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న విషాదకర సంఘటన ఆదివారం ఉదయం జరిగింది. తాలూకా పోలీసుల కథనం మేరకు.. మండలంలోని పోతబోలు గ్రామం, శానిటోరియం సిద్ధమ్మ గారిపల్లికి చెందిన వెంకటరమణ కొడుకు కే.ఉపేంద్ర(35) మదనపల్లెలోని ఓ ప్రైవేట్ హాస్పిటల్లో ల్యాబ్ టెక్నీషియన్ గా పనిచేస్తున్నాడు. ఉపేంద్ర కు భార్య కృష్ణవేణి 10నెలల కొడుకు ఉన్నాడు. ఏం కష్టం వచ్చిందో ఏమో..? తను ఉంటున్న ఇంట్లోనే ఉపేంద్ర ఉరేసుకుని మృతి చెందాడు. ఉపేంద్ర ఆత్మహత్యకు గల కారణాలు తెలియ రాలేదని, ఘటనపై తాలూకా సిఐ కళా వెంకటరమణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# పేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ

**నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్న ఆశాకిరణం వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు**

ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, నవంబర్ 2:



ఒంటిమిట్ట మండలంలోని చింతరాజు పల్లె పంచాయతీ ఎస్.టి కాలని ఎరుకుల పాలెంలోని 15 నిరుపేద కుటుంబాలకు ఆదివారం ఆశాకిరణ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ సమాజ సేవ చేయాలన్న సంకల్పంతో ఆశాకిరణం వెల్ఫేర్ అసోసియేషన్ ద్వారా కొంతకాలంగా నిరుపేదలకు పలు రకాల సహాయ సహకారాలు అందిస్తున్నట్లు తెలిపారు.పేద కుటుంబాలకు సహాయం చేయడం ద్వారా సమాజంలో మనుష్యత్వాన్ని నిలబెట్టుకోవచ్చన్నారు. రాబోయే రోజుల్లో మరెన్నో సేవా కార్యక్రమాలను చేపడతామన్నారు.సామాజిక సేవ మనందరి బాధ్యత అని వారు కొనియాడారు.ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ గురునాథ్ రెడ్డి, ట్రెజరీ వెంకటసుబ్బయ్య, ట్రెజరర్ గంగాధర్, వైస్ ప్రెసిడెంటులు గంగన్న,నరసింహారెడ్డి,మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# లైన్ మెన్ దేవగోపాల్ నాయుడు ని పరామర్శించిన మండిపల్లి హరితమ్మ ..

రాయచోటి జనసముద్రం న్యూస్ నవంబర్ 2



ఆదివారం రోజు మధ్యాహ్నం పట్టణంలోనే రాజు స్కూల్ దగ్గర ఉన్న చిన్నమండెం మండల విద్యుత్ లైన్మెన్ దేవ గోపాల్ నాయుడు ఇటీవల ప్రమాదం జరిగి కాలు ఫాక్చర్ కావడంతో వారి ఇంటి వద్దకు వెళ్లి పరామర్శించి వారి కుటుంబ సభ్యులకి ధైర్యం చెప్పిన రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సతీమణి హరితమ్మ ... ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు..

# ఎస్.కె స్పోర్ట్స్ అకాడమీ విద్యార్థినికి బంగారు పతకం

అన్నమయ్య జిల్లా ఇన్చార్జిన్ న్యూస్ నవంబర్ 2 జనసముద్రం న్యూస్




అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం లోని రైల్వేకోడూరు పట్టణంలో ఎస్కే స్పోర్ట్స్ అకాడమీ వారు 1,2, తేదీల్లో ఏలూరు శనివారం పేట హైస్కూల్లో యు - 17 తైక్వాండో రాష్ట్ర స్థాయి పోటీలు నిర్వహించారు అందులో రైల్వే కోడూర్ ఎస్కే స్పోర్ట్స్ అకాడమీకి చెందిన ఎస్ కే సారా యు-38 విభాగంలో బంగారు పతకం సాధించి త్వరలో అరుణాచల్ ప్రదేశ్ లో జరిగే జాతీయస్థాయి పోటీలకు ఎంపికైందని కోచ్ ఎస్కే మౌలా చెప్పుకొచ్చారు ఎస్.కె స్పోర్ట్స్ అకాడమీ విద్యార్థులు తల్లిదండ్రులు మరియు కోచ్ మౌలా ఇలాంటి పథకాలు మరి ఎన్నో తేవాలని ఆశీర్వదిస్తూ అభినందించారు..

# ఉచిత మెగా వైద్య శిబిరం అందించిన ఈవిఆర్ హాస్పిటల్.

జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. నవంబర్.02.




స్థానిక గుడివాడ పట్టణంలో స్వర్గీయ ఈడుపుగంటి వెంకట రామయ్య పదో వర్ధంతి సందర్భంగా గుడివాడ ఈవిఆర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో ఈవిఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. వైద్య శిబిరంలో వేలాదిగా ప్రజలు పాల్గొని చికిత్సలు చేయించుకున్నారు. వివిధ విభాగాలకు చెందిన వైద్య నిపుణులు శిబిరంలో పాల్గొన్న ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించారు. స్వర్గీయ ఈడుపుగంటి వెంకటరామయ్య జ్ఞాపకార్థం గత పది సంవత్సరాలుగా ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందని, ఈ ఏడాది నవంబర్ 1, రెండు తేదీల్లో నిర్వహించిన శిబిరంలో సుమారు 7వేల మందికి వైద్య సేవలు అందించినట్లు శిబిరం నిర్వహకులు ఈడుపుగంటి శ్రీనివాస్ తెలిపారు. ఉచిత వైద్య సేవలు అందించడంతోపాటుగా అవసరమైన వారికి ఉచితంగా ఆపరేషన్లు, ఖరీదైన ఇంజక్షన్లు చేసినట్లు నిర్వాహకులు శ్రీనివాస్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుండె వైద్య నిపుణులు కర్నాటి రాజేంద్ర మరియు పలువురు వైద్యులు హాస్పిటల్స్ సిబ్బంది పాల్గొన్నారు.

# కళాకారుడికి రంగస్థల సేవా సామ్రాట్ అవార్డు

**జనసముద్రం న్యూస్ నవంబర్ 3 సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గం రిపోర్టర్ రవి**

గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ విజేత కళాపూర్ణ నటశ్రీ డాక్టర్ గుంటి పిచ్చయ్యను వరించిన అవార్డ్ నాడు తెలంగాణ కీర్తి పురస్కార్ నేడు రంగస్థల సేవా సామ్రాట్ అవార్డ్ హైదరాబాద్ నవంబర్ 2 ప్రముఖ నటుడు ,కళాకారుడు , ఎన్టీఆర్ గెటప్ కి అచ్చుగుద్దేల అభినయించగల మారో ఎన్టీఆర్ గా గుర్తింపు పొందిన గుంటి పిచ్చయ్య ను సినీ నటులు గౌతమ్ రాజు టీవీ ఫిలిం యాక్టర్ శ్రీనివాస్ గుప్తా సురవరం ప్రతాపరెడ్డి తెలుగు యూనివర్సిటీ నాంపల్లి హైదరాబాద్ నందు విశ్వ జనని ఫౌండేషన్ ఆధ్వర్యంలో నందమూరి తారక రామారావు కళావేదికలు విశ్వ జనని ఫౌండేషన్ వార్షికోత్సవంలో భాగంగా అంగరంగ వైభవంగా నృత్య ప్రదర్శనలు సంగీత విభావరి తో అలరించిన



కార్యక్రమంలో ,మిమిక్రీ సాంస్కృతి కార్యక్రమాల్లో భాగంగా మఠంపల్లి మండలం కేంద్రంలో చెందిన కళా ప్రపూర్ణ నట శ్రీ డాక్టర్ గుంటి పిచ్చయ్య ఎన్టీఆర్ వాక్చాతుర్యాన్ని తన స్వరంలో వినిపించి సభా వేదికను ఉర్రూతలూగించారు,చాణక్యుని ఏకపాత్రాభినయంలో జన రంజకం చేశారు, శ్రీకృష్ణదేవరాయల గెటప్ లో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసి అతిథుల చేత శహబాస్ అనిపించారు, అట్టహాసంగా జరిగిన ఈ కార్యక్రమంలో గుంటి పిచ్చయ్య మాటలతో, వేషధారణతో సభా ప్రాంగణం దద్దరిల్లింది ,ఈ సందర్భంగా డాక్టర్ గుంటి పిచ్చాయని కళా రంగ విశిష్ట సేవలను గుర్తించి అభినయ శిల్పి రంగస్థల సేవ సామ్రాట్ బిరుదులతో పాటుగా ప్రశంస పత్రం సీల్డ్ మరియు గోల్డ్ మెడల్ తో ప్రముఖుల సినీ నటులు గౌతమరాజు, టీవీ ఫిల్మ్ కళాకారులు శ్రీనివాస గుప్తా, డాక్టర్ గుంటి పిచ్చయ్యకు ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో విశ్వజనని ఫౌండేషన్ చైర్మన్ బొగ్గవరపు బ్రహ్మానందం తెలంగాణ ఆర్యవైశ్య చైర్మన్ కాలవ సుజాత కొత్తయ్య భక్తుల మురళి కనుమూరి రాజ్యలక్ష్మి, జే సంజన రెడ్డి ,సుజాత రెడ్డి, విజయ, రమణి, తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు ,ఈ అవార్డు రావడం పట్ల ప్రముఖ గాయకుడు బహుముఖ ప్రజ్ఞాశాలి స్వర శ్రీ డాక్టర్ పెట్లు కొండలరావు, ప్రముఖ మిమిక్రీ కళాకారులు పాటల రచయిత లిరిసిస్ట్ లక్ష్మణ్ ,శరవణన్ , యాదగిరి , తదితరులు అభినందించారు

# చిగురుమామిడిలో వీర బ్రహ్మంగారి జయంతి

**చిగురుమామిడి జనసముద్రం న్యూస్ నవంబర్ 2.**

కలియుగ దైవం కాలజ్ఞాన కర్త సంఘసంస్కర్త అయిన శ్రీ విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి యొక్క 417 వ జయంతి సందర్భంగా చిగురుమామిడి మండల కేంద్రంలో విశ్వబ్రాహ్మణ మండల కమిటీ ఆధ్వర్యంలో స్వామివారి చిత్రపటానికి పూలమాలలు వేసి టెంకాయలు కొట్టి భజన కార్యక్రమాలు జరిపారు 400 సంవత్సరాల క్రితమే ఆయన కాలజ్ఞానం ద్వారా భూత,భవిష్య,వర్తమానాలలో జరుగుతున్న వింతలు విశేషాలు ప్రళయాలు అన్ని పామరులకు



అర్థమయ్యే విధంగా రచించారు కుల మతాలకు అతీతంగా సంపత్తి భోజనాలు పెట్టడమే కాకుండా మానవసేవే మాధవసేవ అని తెలిపారు చిన్ననాడే తల్లికి ఆత్మబోధ తెలిపారు బనగానిపల్లె అచ్చమాంబకు, కడప నవాబుకు అన్నాజేయునికి ఇలా ఎంతోమందికి కాలజ్ఞానం తెలిపారు దూదేకుల సిద్దయ్యను శిష్యునిగా చేర్చుకున్నారు అంతటి మహనీయుని అడుగుజాడల్లో నడుస్తూ అందరూ ఆయన్ను స్మరించుకోవాలని కోరుకుంటు..

ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షుడు శ్రీరామోజు రాజ్ కుమార్,అనువోజు బాలకృష్ణచారి,చొప్పదండి సుధాకర్,చందవేని పర్శరాం, నిలిగొండ కిషన్,వడ్లురి నరేష్, కాశవేని రాజు,సత్తయ్య,చొప్పదండి సాయి,లోకిని తిరుపతి,లక్ష్మణచారి,ఓదెలు ఎల్లయ్య కనకయ్యలు పాల్గొన్నారు

# తెలంగాణరాష్ట్ర తెలుగుదేశ ఉపాధ్యక్షులు మరియు ఖమ్మం జిల్లా పొలిట్బ్యూరో సభ్యులు డా : వాసిరెడ్డి రామనాథం జన్మదినోత్సవ వేడుకలు

**జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర నవంబర్ 02 ,**

మధిర నియోజకవర్గం లో డా:వాసిరెడ్డి రామనాథం పుట్టిన రోజు వేడుకలు ఘనంగా జరిగాయి

విద్యార్థి దశ నుండే అలవడిన సామాజిక సేవా కార్యక్రమాల ప్రభావం రాజకీయాలవైపు రామనాథం గారిని నడిపించాయి, ఆ నేపథ్యంలోనే అన్న నందమూరి తారక రామారావు గారి ఆశయాలు, ఆలోచనలతో ప్రేరణ పొంది ఆయన స్థాపించిన తెలుగుదేశం పార్టీలో చేరారు, దరిమిలా మూడు పర్యాయాలు మధిర సర్పంచ్ గా, ఒకసారి మార్కెటింగ్ యార్డ్ చైర్మన్ గా ప్రజాసేవ చేసే భాగ్యం ఆయనకు కలిగిందని డాక్టర్ వాసిరెడ్డి రామనాథం పేర్కొన్నారు.

మధిర పట్టణ టిడిపి అధ్యక్షుడు మల్లాది హనుమంతరావు అధ్యక్షతన, మధిర నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తల సమక్షంలో డాక్టర్ రామనాథం 85వ జన్మదినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.

డాక్టర్ వాసిరెడ్డి రామనాథం మాట్లాడుతూ ఒకవైపు వైద్య వృత్తి కొనసాగిస్తూనే, అంకితభావంతో ఈరోజు వరకు పార్టీలో పనిచేస్తున్నానని, ఎన్ని ఒడిదుడుకులు, ప్రలోభాలు వచ్చినా పసుపు జెండా వదలిపెట్టలేదని, కార్యకర్తలు, నాయకుల కృషి అండదండలతో ఇలా నిరంతరం సాధ్యమైందని తెలిపారు.

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ మెజార్టీ సీట్లు గెలుస్తుందని ధీమా



వ్యక్తంచేశారు, పట్టణ అధ్యక్షుడు మల్లాది హనుమంతరావు, ఐటీడిపి రాష్ట్ర మాజీ కార్యదర్శి వేమూరి సునీల్, రూరల్ అధ్యక్షుడు మార్నీడి పుల్లారావు, బోనకల్, ఎర్రుపాలెం, వైరా అధ్యక్షులు దోమందుల సామేలు, రావుట్ల సత్యనారాయణ, సురేంద్ర, జిల్లా నాయకుడు వంగాల రామకోటి, పట్టణ కార్యదర్శి చట్టు వెంకటేశ్వర్లు, మాజీ కౌన్సిలర్ వంకాయలపాటి వెంకట నాగేశ్వరరావు, పట్టణ మాజీ కార్యదర్శి చెరుకూరి కృష్ణారావు, బోనకల్ కార్యదర్శి మరీదు బకరయ్య, మైనేని రవి సీనియర్ నాయకులు చావా శివాజీ, జంగా గురువులు, చెన్నం స్వామి, భాగం రమేష్, కోనేరు రాణి, మేడేపల్లి రాణి, జయరాజు తదితరులు మాట్లాడుతూ, డాక్టర్ రామనాథం గారు నిబద్ధత కలిగిన నాయకుడని, పదవులు అనుభవించిన కొందరు స్వార్థపరులు పార్టీని విడిచిపెట్టినా, మడమ తిప్పని నాయకుడిగా ,రామనాథం గారు తెలుగుదేశం పార్టీకి సేవలు అందిస్తున్నారని కొనియాడారు. ఆయన సేవలు, నిబద్ధత దృష్టిలో పెట్టుకుని ఆయనను రాష్ట్ర కమిటీకి అధ్యక్షుడిగా నియమించాలని జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు గారికి విజ్ఞప్తి చేసారు. డాక్టర్ వాసిరెడ్డి రామనాథం గారు ఆయురారోగ్యాలతో మరిన్ని పుట్టినరోజులు సంతోషంగా జరుపుకోవాలని వక్తలు మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. ఈసందర్భంగా డాక్టర్ వాసిరెడ్డి రామనాథం గారు కేక్ కట్ చేసి అందరికీ పంపిణీ చేసారు.

కార్యక్రమంలో నాయకులు మేడా వెంకటేశ్వరరావు, అనుమోలు సతీష్, ఈదర వెంకటేశ్వరరావు, యడవల్లి నాగభూషణం, నాగులంచ శ్రీనివాసరావు, పాశం రామనాథం, మన్నేపల్లి రత్నకుమారి, కేశవపట్నం రామయ్య, దేవభక్తుని వెంకట్, చావా రాము, తిరుపతి కృష్ణమూర్తి, వీరవల్లి కోటేశ్వరరావు, పాశం వెంకటేశ్వర్లు, బనమ్ సాహెబ్, వట్టికొండ రామ్మోహన్, వాసిరెడ్డి ఈశ్వర్, జమ్ముల కోటేశ్వరరావు, వాసిరెడ్డి ప్రకాశరావు, వేల్పుల కొండ, నిర్మల, వినుకొండ కృష్ణమూర్తి, మైనీడి జగన్మోహన్, వాసిరెడ్డి నాగేశ్వరరావు, పోతినేని కోటేశ్వరరావు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

అనంతరం అతిథులందరికీ పట్టణ అధ్యక్షుడు మల్లాది హనుమంతరావు భోజనాలు ఏర్పాటుచేశారు.

# క్రీడల శాఖ మంత్రివర్యులు శ్రీహరి జన్మదిన సందర్భంగా వృద్ధాశ్రమంలో పండ్లు బ్రెడ్లు పంపిణీ ...

**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:**

తెలంగాణ రాష్ట్ర పశువర్ధక మత్స్యశాఖ మరియు క్రీడల శాఖ మంత్రివర్యులు శ్రీహరి గారి జన్మదిన సందర్భంగా యాదాద్రి జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ ఆధ్వర్యంలో భువనగిరి పట్టణ రాయగిరి మూడో వార్డులో వృద్ధాశ్రమంలో పండ్లు బ్రెడ్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించగా ముఖ్యఅతిథిగా సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజ్ ముదిరాజ్ పాల్గొని ఆశ్రమంలోని వయోవృద్ధులకు పండ్లు బ్రెడ్లను పంపిణీ చేసి ఈ సందర్భంగా మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఒక పేద కుటుంబం నుంచి రాష్ట్ర మంత్రిగా ఎదిగిన ఒక ముదిరాజు సామాజిక వర్గం ఆశాజ్యోతి మంత్రివర్యులకు యాదగిరి లక్ష్మీనరసింహస్వామి ఆశీస్సులు రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీస్సులు పెద్దమ్మ తల్లి ఆశీస్సులు ఆయురారోగ్యాలుమరియు మరెన్నో ఉన్నత పదవులు ఆశీర్వాదంమరిన్ని జన్మదినాలు జరుపుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వం



ముదిరాజులను గుర్తించి మంత్రి పదవి ఇచ్చినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ రాబోయే రోజుల్లో మన మంత్రివర్యులని ఆదర్శంగా తీసుకుని మన తెలంగాణ రాష్ట్రంలో మరిన్ని పదవులు కాంగ్రెస్ ప్రభుత్వం కల్పిస్తుందని ప్రస్తుతం ఉన్నటువంటి జూబ్లీహిల్స్ సెలక్షన్ నందు ముదిరాజులు అందరూ కాంగ్రెస్ పార్టీకి అనుసంధానమై ఒక బి సి అభ్యర్థిని నవీన్ యాదవ్ గెలిపించాలని జూబ్లీహిల్స్ ప్రజలను



కోరుచున్నాము ముఖ్యంగా ఈరోజు మరిన్ని పదవులు కాంగ్రెస్ ప్రభుత్వం కల్పిస్తుందన రాబోయే రోజుల్లో పార్టీకి పనిచేసిన నాయకులకు కష్టపడిన వారికి తప్పకుండా న్యాయం జరుగుతుందని కోరుచున్నాము ఇట్లు

యాదాద్రి జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడు సామల రవీందర్ భువనగిరి సేవాదళ్ టౌన్ అధ్యక్షుడు డాకూర్ ప్రకాష్ బ్లాక్ కాంగ్రెస్ సేవాదళ్ నాయకులు ఎండి అఖిల్ గారు బత్తిని జితేందర్ వేషాల రాజు కాన్గాంటి ప్రేమ్ వై రాజు రాజశేఖర్ అంకం రాజేష్ సురేందర్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# హార్ట్ ఎటాక్ తో ఆంధ్రప్రభ రిపోర్టర్ కనుమూత

**ఆంధ్రప్రభ రిపోర్టర్ శ్రీ కడుమూరు రాములు , అకాల మరణం చెందడం వలన కాంగ్రెస్ పార్టీ శ్రద్ధాంజలి ఘటిస్తున్నది కడుమురు రాములు పార్థివ దేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించిన గ్రంథాలయ చైర్మన్ మధుసూదన్ రెడ్డి, తదితరులు**

**చేవెళ్ల నియోజకవర్గం ప్రతినిధి జనసముద్రం న్యూస్( నవంబర్ 2)**





షాబాద్ మండలంలోనీ తిర్మలాపూర్ గ్రామానికి చెందిన కడుమూరు రాములు హఠాత్తుగా నిన్న( శనివారం) గుండె పోటుతో చనిపోయాడు రాములు ఆంధ్రప్రభ రిపోర్టర్ గా ప్రజలకు ఎంతో సపోర్టుగా ఉండి ప్రజల పక్షాన పని చేస్తూ చాలా సంవత్సరాలనుండి ప్రజలకు సేవాలాందిస్తున్న రిపోర్టర్ రాములు నిన్న (శనివారం) అనుకోకుండ గుండె పోటుతో చనిపోయాడు ఈ సందర్భంగా మధుసూదన్ రెడ్డి కుటుంబ సభ్యులతో మాట్లాడి ప్రభుత్వం నుంచి ఎటు వంటి సహాయం కావాలన్నా చేస్తాము అని కుటుంభ సభ్యులకు మనోధైర్యం నింపిన రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మధుసూదన్ రెడ్డి
అలాగే స్నేహితులు బంధువులు బంధు మిత్రులు
వారి కుటుంబ సభ్యులకు ప్రగాడ సానుభూతి తెలియజేసారూ
అతని ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని ప్రార్థిచారు

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన గోలి పింగల్ రెడ్డి

**యాదాద్రి భువనగిరి జిల్లా (నవంబర్.01)**



జనసముద్రం న్యూస్ బీబీనగర్ పట్టణంలో ఇటీవల మరణించిన కీర్తిశేషులు గంగాదేవి సత్తయ్య కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ,తమ వంతు ఆర్థిక సాయం అందజేసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి. ఈ కార్యక్రమంలో రెడ్డబోయిన వెంకటేష్,పిట్టల శ్రీనివాస్,బంటు నరసింహ,కుక్కదొగు సురేష్,గుండెగల శ్రీనివాస్,సార శ్రీనివాస్,బంటు భరత్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కు తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషన్ నోటీస్

**జన సముద్రం న్యూస్ : నవంబర్ 1 ( పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ )**

కరీంనగర్ జిల్లాలోని కొత్తపల్లి మండలం ఎలగందుల్ గ్రామానికి చెందిన పల్లెల దేవరాజ్ 2022 వ సంవత్సరంలో పెద్దపల్లి జిల్లాలోని రాఘవపూర్ గ్రామ సర్పంచ్ , ఉప సర్పంచ్ , వార్డ్ మెంబర్లు , ఎంపీటీసీ వీరందరి ఎలక్షన్ అఫిడవిట్లను ప్రమాణ స్వీకారానికి సంబంధించిన తదితర వివరాల సమాచారం కోరుతూ పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఆర్టిఐ దరఖాస్తు చేశారు. ఆ తర్వాత పల్లెల దేవరాజ్ కోరిన సమాచారం కాకుండా అసంతృప్తి సమాచారం పంపించడంతో తాను మొదటి అప్పీలు , రెండవ అప్పీలు చేయడంతో ప్రస్తుతం 3 సంవత్సరాలు గడిచిన తర్వాత తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషన్ హైదరాబాద్ కార్యాలయం నుండి తేదీ : 6 నవంబర్ 2025 రోజున పూర్తి సమాచారంతో హాజరు అగుటకు పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షకు నోటీసు చేరింది. అలాగే దరఖాస్తుదారుడు అయినా పల్లెలు దేవరాజుకు కూడా నోటీసు వచ్చింది. ఇప్పుడైన పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ పల్లెల దేవరాజుకు పూర్తి సమాచారం ఇస్తాడో వేచి చూడాల్సి ఉంది.



TELANGANA INFORMATION COMMISSION
(Under Right to Information Act, 2005)
D.No.5-4-399, Samachara Hakku Bhavan, Mojam-Jahi-Market, Hyderabad – 500 001
Phone: 040-24740666.

NOTICE

Case No:12960/SIC-DB/2022 Date: 21-10-2025

Ref: - 1. 6(1) Application dated: 21-06-2022 filed before the PIO.
2. 19(1) 1st Appeal dated: 26-07-2022 filed before the 1st Appellate Authority.

&&&

Whereas Sri Pallela Devaraju has filed an appeal U/s 19(3) of the RTI Act, 2005 before this Commission against the Public Authority; and whereas the said appeal is posted for hearing on the 06th day of November, 2025 at 10.30 AM.

A. The Respondents are hereby directed to appear in person before the Commission on 06th day of November, 2025 at 10.30 AM in Court Hall – 1, Ground Floor in Telangana Information Commission, Hyderabad along with written affidavits containing:

(i) the action taken (point wise) on 6(1) application / 19(1) appeal.
(ii) copies of letters through which information was furnished to the appellant and proof of dispatch / receipt / acknowledgement by the appellant.
(iii) point wise counter on the 2nd appeal along with enclosed affidavit duly filled in all respects, and
(iv) the Respondent shall file a statement through a copy of the 4(1) (b) data is displayed in the office.

B. The Appellant to attend the hearing on the said date and time along with affidavits containing the:

(i) points for which information is not furnished; and
(ii) Points for which information furnished is unsatisfactory / incorrect / false giving complete justification in support of his claim.

All Appeals will be decided on the basis of material placed before the Commission and as per the merits of the case.

Given under the seal of the Telangana Information Commission on this, the 21st day of October, 2025.

Encl: - (i). 6(1) application; (ii). 19(1) 1st appeal; (iii). 19(3) 2nd appeal; (iv). Blank Affidavit form.

// BY ORDER //
SECTION OFFICER

To
Appellant : Sri Pallela Devaraju, H.No. 7-114/2, Yelagandla Village, Kotapally Mandal, Karimnagar District-505401.
Respondents : 1) The Public Information Officer (U/RTI Act,2005) / O/o the District Collector, Peddapalli Collectorate, Peddapalli District.
2) The Public Information Officer (U/RTI Act,2005) / O/o the Mandal Praja Parishad, Peddapalli Mandal, Peddapalli District.
The First Appellate Authority (U/RTI Act, 2005) / O/o the District Collector, Peddapalli Collectorate, Peddapalli District.

Note: In case the 6(1) application was transferred to some other PIO u/s 6(3) of RTI Act, a copy of this notice should be transmitted by the PIO mentioned above, to the deemed PIO to also attend the hearing in the Commission on the said date and time.

# రిటైర్మెంట్ బెనిఫిట్స్ వెంటనే చెల్లించాలి

**నీలం అజయ్ కుమార్ సన్మాన సభలో టీఎస్ యుటియఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు డిమాండ్**

జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర నవంబర్ 02,

తక్కెళ్ళపాడు పాఠశాల ఉపాధ్యాయుడు నీలం అజయ్ కుమార్ 37 సంవత్సరాల పాటు నిర్విరామ సేవలు అందించారని, పదవీ విరమణ సందర్భంగా ఘన సన్మాన కార్యక్రమం ఆదివారం స్థానిక శుభమస్తు ఫంక్షన్ హాల్ నందు జరిగింది.







ఈ కార్యక్రమానికి టీఎస్‌యుటిఎఫ్ మండల అధ్యక్షులు అనుమోలు కోటేశ్వరరావు అధ్యక్షత వహించగా, జిల్లా ప్రధాన కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు మాట్లాడుతూ రిటైర్ అయిన ఉపాధ్యాయుల ఫెన్షనరీ బెనిఫిట్స్ వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.
నీలం అజయ్ కుమార్ వృత్తి ధర్మాన్ని కచ్చితంగా పాటించిన సత్యనిష్ఠ ఉపాధ్యాయుడు. సమయపాలన, సౌమ్యత, శ్రద్ధతో పనిచేసి విద్యార్థుల్లో శ్రమ, క్రమశిక్షణ, విలువల పట్ల అవగాహన పెంచారు. ఆయన బోధనలో రూపుదిద్దుకున్న వందలాది మంది విద్యార్థులు సమాజంలో వివిధ రంగాల్లో ప్రతిష్ఠాత్మక స్థానాల్లో ఉన్నారని ప్రశంసించారు. అలాగే యుటిఎఫ్ కార్యకలాపాల్లో నీలం అజయ్ కుమార్ పాత్ర విశేషమని పేర్కొంటూ సంఘానికి అంకితభావంతో సేవలందించి, ఉపాధ్యాయ హక్కుల పరిరక్షణకు ఎల్లప్పుడూ ముందున్నారని అన్నారు. ప్రభుత్వం వెంటనే ఆయనకు రావలసిన రిటైర్మెంట్ బెనిఫిట్స్‌ను తక్షణం విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ఉపాధ్యాయ సంఘం నాయకులు, ఉపాధ్యాయులు, మాజీ విద్యార్థులు, యుటిఎఫ్ నాయకులు పాల్గొని నీలం అజయ్ కుమార్ గారిని సన్మానించారు. వివిధ రాజకీయ పార్టీల నాయకులు చావా రామకృష్ణ, బండారు నరసింహారావు,కృష్ణారావు,ఐలూరు వెంకటేశ్వర రెడ్డి ,సుధాకర్ రెడ్డి వీరయ్య సాంబశివరావు, వెంకట నరసయ్య నరసింహారావు, శ్రీనివాస్ రెడ్డి ,ఉపాధ్యాయ సంఘ నాయకులు నంద్రు. వెంకటేశ్వరరావు, వల్లంకొండ రాంబాబు, నాగూర్ వలి, రామకృష్ణ, శివపార్వతి, కావ్య,ఫాతిమా,
సైదారావు,యామిని,నాగమల్లేశ్వరి, రత్నకుమారి కాజా,భరత్,నాగేశ్వర రావు ,రవి కుమార్, కంచర్ల శ్రీనివాసరావు, మదన్ మోహన్ రెడ్డి, గురునాథ్ రెడ్డి,నాగరాజు,వీరయ్య, సాంబశివరావు,
సాంబయ్య,మీరఖాన్,లక్ష్మణరావు,ఇస్మాయిల్, రాజారావు, అజయ్ కుమార్ గారి బంధుమిత్రులు, పెన్షనర్ నాయకులు సాంబయ్య, లక్ష్మణరావు, వెంకట నరసయ్య

# బీబీనగర్ లో ఘోర రోడ్డు ప్రమాదం.. ఇద్దరు మృతి







యాదాద్రి భువనగిరి జిల్లా (నవంబర్.01)

జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండల కేంద్రంలో హైదరాబాద్ వరంగల్ జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది.గర్దాస్ ప్రశాంత్ తండ్రి నరసింహులు (వయస్సు 32),టెలిఫోన్ కాలనీ బోడుప్పల్,సొంత గ్రామం,మండలం రాజాపేట,యాదాద్రి భువనగిరి జిల్లా,అతని భార్య గర్దాస్ ప్రసన్న (వయస్సు 28) వీరిద్దరు కూడా మూడు సంవత్సరాల క్రితం పెళ్లి చేసుకుని బోడుప్పల్ లోని టెలిఫోన్ కాలనీలో తల్లిదండ్రులతో కాకుండా,వీరిద్దరూ మాత్రమే కలిసి ఉంటున్నారు.ప్రశాంత్ సొంత ఊరు,రాజాపేట మండలం కాగా,ప్రశాంత్ భార్యది వరంగల్లోని పాలకుర్తి మండలం.ఆదివారం రోజు వీరు ఇరువురు కలిసి బైక్ పై బోడుప్పల్ నుండి బయలుదేరి భువనగిరి వైపు వస్తుండగా బీబీనగర్ చెరువు కట్ట వద్ద జాతీయ రహదారి పైన పక్కకి ఆగి ఉండగా,మహేంద్ర థార్ వాహనం అతివేగంగా వచ్చి వెనక నుండి వారి బైకును ఢీకొట్టడంతో ప్రమాద స్థలంలోనే ప్రశాంత్ మృతిచెందగా,యువతి పక్కనే ఉన్న చెరువులో పడి ప్రాణాలు కోల్పోయింది.మహేంద్ర కార్ వాహనంలో ఉన్న ముగ్గురు వ్యక్తులకు గాయాలయ్యాయి.వారిని చికిత్స నిమిత్తం భువనగిరి జిల్లా కేంద్రంలోని ఏరియా ఆసుపత్రికి తరలించారు.పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# సదర్ సమ్మేళనంలో పాల్గొన్న మున్సిపల్ చైర్పర్సన్ పావని జంగయ్య యాదవ్

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (నవంబర్.01)

జనసముద్రం న్యూస్ ఘట్కేసర్ మున్సిపల్ పరిధి ఎదులాబాద్ మరియు కొర్రేముల గ్రామం యాదవ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సదర్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఘట్కేసర్ మున్సిపల్ మాజీ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్.ఈ సందర్భంగా మాజీ ఛైర్పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ మాట్లాడుతూ మహానగరంలో జరిగే ప్రధాన ఉత్సవాల్లో ఒకటి.ఈ పండగను నగరంలోని యాదవ కులస్తులు మాత్రమే జరుపుకుంటారు.దీపావళి ఉత్సవాల్లో భాగంగా,దీపావళి ముగిసిన రెండో రోజున అంగరంగ వైభవంగా జరుపుకుంటారు.దీనిని దున్నపోతుల ఉత్సవంగా కూడా వ్యవహరిస్తారు.'సదర్' అంటే హైదరాబాదీ వ్యవహారికం ప్రకారం 'ప్రధానమైనది' అని అర్థం.యాదవ కులస్తులు ఒక ప్రత్యేకమైన







ప్రధాన ఉత్సవంగా ఈ సదర్‌ను నిర్వహించుకుంటారు.అలంకరించిన దున్నపోతులతో యువకులు కుస్తీ పట్టడం ఈ ఉత్సవ ప్రత్యేక విశేషం.సదర్ పండగను దృష్టిలో పెట్టుకొని దున్నపోతులను పెంచుతారు.అవి దృఢంగా ఉండడంకోసం కొన్ని నెలలపాటు వాటికి పోషక విలువలు కలిగిన తవుడు,దాన,గానుగ,పచ్చగడ్డి,కుడితి వంటివి పెడుతారు.పండగకు వారం ముందుగానే అలంకరణ ప్రారంభిస్తారు.దున్నపోతు శరీరంపై ఉన్న వెంట్రుకలను తొలగించి నల్లగా నిగనిగలాడేలా తయారు చేస్తారు.అందుకు వెన్న లేదా పెరుగు ఉపయోగిస్తారు.కొమ్ములను రంగురంగుల రిబ్బన్లతో చుడతారు.నెమలి ఈకలను అమర్చుతారు.అలంకరించిన తరువాత సుగంధ ద్రవ్యాలను చల్లుతారని తెలిపారు.ఈ కార్యక్రమం మాజీ ఎంపీటీసీ కందుల కుమార్,సీనియర్ నాయకులు విశ్వనాథం,యుగేందర్,సత్తి రెడ్డి,ఎదులాబాద్ వివిధ హెూదాలో కాంగ్రెస్ నాయకులు, కొర్రేముల గ్రామం కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల్ అభివృద్ధికి గురుకుల్ పరిరక్షణ సమితి ముందడుగు

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (నవంబర్.01)



జనసముద్రం న్యూస్ ఘట్కేసర్ లో గురుకుల్ పరిరక్షణ సమితి (జి.పి.ఎస్) సమావేశం జరిగింది.ఈ సమావేశంలో పలు అంశాలపై చర్చ జరిగింది.గురుకుల్ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో జరుగుతున్న విద్యార్థిని,విద్యార్థులకు నిర్మిస్తున్న మరుగుదొడ్ల నిర్మాణ పనులను పురోగతులను ఇంక ముందు చేయాల్సిన పనుల గురించి చర్చించడం జరిగింది.అనంతరం మరుగుదొడ్ల నిర్మాణ పనుల పురోగతులను పరిశీలించడం జరిగింది.రైల్వే గేట్ దగ్గర అసంపూర్తిగా మిగిలిన కాంపౌండ్ వాల్ ను అక్కడి నుంచి వచ్చే దారిని మూసివేయుటకు ఇనుప కంచె వేయుటకు దాత కందకట్ల మాధవ రెడ్డి ముందుకు రావడం చాలా అభినందనీయమని,గురుకుల్ పరిరక్షణ సమితి కందకట్ల మాధవ రెడ్డికి ధన్యవాదములు తెలియజేశారు.మరుగుదొడ్ల నిర్మాణానికి (మాజీ ఎంపిటిసి డి కొండ రఘు రూపాయలు 5000/-),పూర్వ విద్యార్థి మాజీ సర్పంచ్ (వేముల సంజీవ గౌడ్ రూపాయలు 5000/-),పూర్వ విద్యార్థి (ఎం ఏ ఖలీల్ 1000 లీటర్ల వాటర్ ట్యాంక్),పూర్వ విద్యార్థి (చుక్కల రవిశంకర్ 1000 లీటర్ల వాటర్ ట్యాంక్),పూర్వ విద్యార్థి మాజీ సర్పంచ్ ఘనపూర్ (చిలుకూరి వెంకటేష్ రూపాయలు 10000/-),పూర్వ విద్యార్థి (రామలింగం రూపాయలు 1000/-),పూర్వ విద్యార్థి పన్నీర్ గంగాధర్ రూపాయలు 1000/-) నిర్మాణ పనులకు సహాయం అందించారు.ఈ సందర్భంగా గురుకుల్ పరిరక్షణ సమితి వారికి ధన్యవాదాలు తెలియజేశారు.ఇక దాతలు ముందుకు వచ్చి నిర్మాణ పనులు పూర్తి చేయుటలో భాగస్వామ్యం కావాలని గురుకుల్ పరిరక్షణ సమితి విన్నవించడం జరిగింది.ఈ సమావేశానికి వచ్చిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు.



# శ్రీవారి సేవలో సుప్రీంకోర్టు న్యాయమూర్తి.

జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా నవంబర్ 2 ద్వారకాతిరుమల ప్రతినిధి.






ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయానికి సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ జె.కె మహేశ్వరి మరియు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మానవేంద్రనాథ్ రాయ్ ఆదివారం ఉదయం విచ్చేశారు.వారికి ఆలయ అధికారులు,పండితులు తూర్పు వైపు గాలిగోపురం వద్ద ఆలయ మర్యాదలతో పూర్ణకుంభ తో ఘనస్వాగతం పలుకుగా ప్రదక్షిణల అనంతరం స్వామి వారి అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం ఆలయ ముఖ మండపంలో వేద పండితులు వేద ఆశీర్వచనాలు ,స్వామివారి ప్రసాదాలను శేష వస్త్రాన్ని సమర్పించారు.అనంతరం ఆలయ చైర్మన్ రాజా ఎస్ వి సుధాకర్ రావు,ఈవో ఎన్ వి సత్యనారాయణ మూర్తి మరియు అనువంశిక ధర్మకర్త నివృతరావు స్వామి వారి జ్ఞాపికను అందించారు. డి ఈ ఓ భద్రాజీ , ఏఈఓ నటరాజరావు,జిల్లా జడ్జ్ ఎస్. శ్రీదేవి, జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, ,పోలీసు ఉన్నతాధికారులు, ఆలయ సిబ్బంది తదితరులున్నారు.

# కాకర్ల డ్యాం వద్ద నలుగురిని కాపాడిన అగ్నిమాపక సిబ్బంది

**కృతజ్ఞతలు తెలిపిన నలుగురు వ్యక్తులు**

జనసముద్రం నవంబర్ 2 అర్ధవీడు మండల రిపోర్టర్ వెంకటేశ్వర్లు

ప్రకాశం జిల్లా అర్ధవీడు మండలం కాకర్ల గ్రామం సమీపంలోని డ్యాం వద్ద నీటి మట్టం ఒక్కసారిగా పెరగడంతో నలుగురు వ్యక్తులు నీటిలో చిక్కుకుపోయారు. సమాచారం అందుకున్న కంభం అగ్నిమాపక శాఖ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని చాకచక్యంగా రక్షణా చర్యలు చేపట్టారు. సురక్షితంగా నలుగురిని కాపాడారు. ఎవరికీ ఎటువంటి హాని జరగలేదని అగ్నిమాపక సిబ్బంది తెలిపారు.



# కోనంపేట పిరయ్య విందు కార్యక్రమంలో పాల్గొన్న యనమల మదన్మోహన్

లక్కిరెడ్డిపల్లి జన సముద్రం న్యూస్ నవంబర్ 2

లక్కిరెడ్డిపల్లి మండలం కోనంపేట పంచాయతీకి చెందిన టిడిపి సీనియర్ కార్యకర్త పీరయ్య ఆహ్వానం మేరకు విందులో పాల్గొన్న లక్కిరెడ్డిపల్లి మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు యనమల మదన్మోహన్ ఈ కార్యక్రమంలో ఏపీఐఐసీ మాజీ డైరెక్టర్ తోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి , మార్కెట్ యార్డ్ చైర్మన్ డాక్టర్ షఫీ నాయక్,సర్పంచ్ లక్ష్మీనారాయణ, రజాక్,పెద్దపల్లి ఓబులేసు, తెలుగు యువత అధ్యక్షుడుపాల్గొన్నారు పకీరయ్య నార నారే వీరభద్ర నాయుడు, రమణ టీడీపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు



# బీబీనగర్ జెడ్పీహెచ్ఎస్ పూర్వ విద్యార్థి భాస్కర్‌కు ఆర్థిక సహాయం

యాదాద్రి భువనగిరి జిల్లా (నవంబర్.01)



జనసముద్రం బీబీనగర్ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు ఏర్పాటు చేసిన 'పూర్వ విద్యార్థుల సంక్షేమ సంస్థ (ఓ ఎస్ డబ్ల్యూ ఏ)' ఆధ్వర్యంలో ఒక సానుభూతి కార్యక్రమం నిర్వహించబడింది.2006-07 విద్యా సంవత్సరంలో అదే పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థి భాస్కర్ ప్రమాదానికి గురైన నేపథ్యంలో ఆయనకు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా ఓ ఎస్ డబ్ల్యూ ఏ వ్యవస్థాపకులు సలీమ్ మరియు కమిటీ సభ్యులు పూర్వ విద్యార్థుల తరపున మొత్తం 43,116 రూపాయలు,అలాగే భాస్కర్ 10వ తరగతి స్నేహితులు కలిసి మరో 16,400 రూపాయలు అందజేశారు.ఈ ఆర్థిక సహాయానికి స్పందించిన అందరికీ భాస్కర్ పేరు పేరున కృతజ్ఞతలు తెలిపాడు.ఈ కార్యక్రమంలో ఓ ఎస్ డబ్ల్యూ ఏ వ్యవస్థాపకులు సలీమ్,కమిటీ సభ్యులు,పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.